VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : శుక్రవారం 04.09.2026
సంపుటి : 09 సంచిక : 86 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

## రాష్ట్ర ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

ఎ. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి తత్వాన్ని అర్థం చేసుకుని, ఆయన బోధనలను ఆచరిస్తే జీవితంలో ప్రతి పనిలో విజయాన్ని సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు.

## రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు, 16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం

- చంచల్‌గూడ- సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు.





**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

- రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు,16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం
- చంచల్‌గూడ - సంతోష్‌నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు...
- గత ప్రభుత్వం కేవలం కొబ్బరికాయ కొట్టి చేతులు దులుపుకుంది
- బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క పైసా ఖర్చు చేయలేదు
- కానీ ప్రజా ప్రభుత్వం నిధులు ఇచ్చి బ్రిడ్జిని పూర్తి చేసింది
- నేను గతంలోనే చెప్పాను.. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ అని
- ఇక్కడ ప్రతీ గల్లీ నాకు తెలుసు..
- అసదుద్దీన్ అడిగిన ప్రతీ అభివృద్ధి పనులను మంజూరు చేయాలని ఈ వేదికగా అధికారులను ఆదేశిస్తున్నా..

▶ మిగతా 2లో



హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03: లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల విజయోత్సవం

- ఏటూరునాగారంలో ఘనంగా విజయోత్సవ ర్యాలీ
- సంక్షేమం.. అభివృద్ధితో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజా ప్రభుత్వం
- వర్షంలోనూ ఉత్సాహంగా కొనసాగిన భారీ ర్యాలీ



ములుగు జిల్లా, ఏటూరు నాగారం, వెలుతురు సెప్టెంబర్ 3:

2

## తెలంగాణ మంత్రివర్గం నుండి కొండా సురేఖ బర్తరఫ్

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 03:**



2

తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా కొనసాగుతున్న కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించే ప్రక్రియకు తెరలేచింది. ఆమెను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సిఫారసు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు లేఖ పంపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఫారసును పరిశీలించిన అనంతరం సురేఖను తొలగిస్తూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి గవర్నర్ ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు.

## అంతర్గత పోరులో ఉనికి కాపాడుకునేందుకే కాంగ్రెస్ పై బీజేపీ నేతల విమర్శలు

- తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో ప్రధానమంత్రి మోదీని నిలదీయాలి
- కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై బీజేపీ నేతలు సమాధానం చెప్పాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**



2

తెలంగాణలో బీజేపీ నేతలు తమ పార్టీలో నెలకొన్న అంతర్గత పోరులో ఉనికిని కాపాడుకోవడానికి ఒకరిని మించి ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ కోసం నినదిస్తే అరెస్టులా?

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

రాష్ట్రంలోని లక్షలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్న ఈ ప్రభుత్వం, ఫీజు రీయింబ ర్స్మెంట్ బకాయిలు అడిగితే పోలీసులతో అణచివేసే ప్రయత్నం చేయడం అత్యంత హేయమైన చర్య అని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ రోజు సెక్రటేరియట్ వద్ద శాంతియుతంగా సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థులు సంతకాలు చేసిన ప్రతులను అందించడానికి బీజేవైఎం నాయకులకు మద్దతుగా ఆయన పాల్గొన్నారు.



2

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రవ్యాప్తంగా భూ రీ - సర్వేను వేగవంతం చేయాలి: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి.. మండకొడి జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



10

## తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ల సర్కార్ బండారం బట్టబయలైంది

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అంతర్గత కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



2

## బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతు వినాశనం: కాంగ్రెస్ రెండున్నరేళ్లలో రైతు వికాసం - మంత్రి తుమ్మల

- బీఆర్ఎస్ చార్జ్‌షీట్ కాదు.. పదేళ్ల రైతు వ్యతిరేక పాలనపై ప్రజల చార్జ్‌షీట్‌కు సమాధానం చెప్పాలి
- రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు



2

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:

## ఒవైసీ బ్రదర్స్ ఏ దేశానికి భక్తులు?

- వందేమాతర గీతం ఆలపించని వాళ్లు దేశభక్తులెలా అవుతారు?
- 15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతామని చెప్పిన వాళ్లు మీకు దేశభక్తుల్లా కన్పిస్తున్నారా?
- ఒవైసీ కాలేజీల్లో టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించిన వాళ్లు మీకు దేశభక్తుల్లా కన్పిస్తున్నారా?
- చెరువులను, ప్రభుత్వ భూములను కబ్జా చేసి భవంతులు కట్టినోళ్లు మీకు దేశభక్తుల్లా కన్పిస్తున్నారా?
- లక్ష్మీ, దుర్గ, సరస్వతి అమ్మవార్లను హేళన చేస్తూ మాట్లాడినోళ్లు మీకు దేశభక్తుల్లా కన్పిస్తున్నరా?




- దేశభక్తి అంటే ఏమిటో పాతబస్తీలో త్వరలోనే లక్షలాది మందితో వందేమాతరం ఆలపించి చూపిస్తాం
- దేశద్రోహుల గుండెలు బద్దలయ్యేలా వందేమాతరం ఆలపిస్తాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:

## హామీలన్నీ గాలికి వదిలి రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ధ్వజం

**కౌడిపల్లి, సెప్టెంబర్ 3 ( వెలుతురు ):** ఎన్నికల సమయంలో వంద రోజుల్లో రైతులకు ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు గడుస్తున్నా హామీల అమలుకు దిక్కులేకుండా చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. కౌడిపల్లి లో స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నేతృత్వంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ సమరభేరి కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు న్నీరు హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు రూ.15 వేలు చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారన్నారు. అక్కాచెల్లెమ్మలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు, విద్యార్థి భరోసా కార్డులు, ఆడపిల్లలకు స్కూటీల హామీలు ఎక్కడికి పోయాయని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింద న్నారు. రైతు మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల భరోసా ఇచ్చిన రైతుబీమా గొప్ప పథకమన్నారు. కరోనా, నోట్ల రద్దు వంటి సంక్షోభాల్లోనూ రైతుబంధు ఆగలేదని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిందన్నారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు, లో వోల్టేజ్‌తో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. రైతు బంధు లేదు, రైతుబీమాపై స్పష్టత లేదు, కరెంటు సక్రమంగా లేదని విమర్శించారు. మరోవైపు యూరియా, డీఏపీ వంటి ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోంద న్నారు. ఎరువుల ధరలు పెరిగి రైతులపై పెట్టుబడి భారం అధికమైందన్నారు. యాప్‌ల పేరుతో ఎరువుల కోసం రైతులను కార్యాలయాలు, దుకాణాల చుట్టూ తిప్పుతున్నారని మండిపడ్డారు. శివంపేట, రామాయంపేట, దుబ్బాక, మాసాయిపేట ప్రాంతాల్లో యూరియా కోసం రైతులు ఆం దోళనలు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతు పొలంలో పని చేయాలా లేక ఎరువుల కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగాలా అని ప్రశ్నించారు. రైతులు ఇప్పటి కైనా కళ్ళు తెరిచిదగా కోరు కాంగ్రెస్ ప్రభు త్వానికి గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్మెంట్ కోసం నినదిస్తే అరెస్టులా?

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక శాసనసభాపక్ష నేత అని కూడా చూడకుండా పోలీసులు అక్రమంగా, అమానుషంగా ఈడ్చుకుంటూ వెళ్లి అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస, నియంతృత్వ పాలనకు పరాకాష్టగా మారిందన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ అడిగితే కనీసం స్పందించే తీరిక లేకపోవడం ఈ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనం అని, ఒక ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా అరెస్టు చేయడం రాష్ట్రంలో కొనసాగుతున్న నియంతృత్వ, రాక్షస పాలనకు అద్దం పడుతోందన్నారు. పోలీసుల నిర్బంధాలు, అక్రమ అరెస్టులకు భయపడి విద్యార్థుల పక్షాన మేము చేసే పోరాటాన్ని ఆపేది లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే తన మొండి వైఖరిని వీడి, అరెస్టయిన మా నాయకులను బేషరతుగా విడుదల చేయాలనీ, అలాగే, పెండింగ్‌లో ఉన్న 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విద్యార్థులకు చెల్లించాలని లేనిపక్షంలో, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన ఈ పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

# తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ల సర్కార్ బండారం బట్టబయలైంది

మంత్రి పదవి నుంచి కొండా సురేఖ గారిని తప్పించడం కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయమైనప్పటికీ, స్వయంగా ఆమె కూతురే ఈ ప్రభుత్వంలో సాగుతున్న విచ్చలవిడి అవినీతిని ప్రజల ముందుంచారని ఆయన గుర్తుచేశారు. ఇది ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణ కాదని, స్వయంగా కాంగ్రెస్ మంత్రులే ఇది 30 శాతం కమిషన్ల ప్రభుత్వమని బహిరంగంగా ఒప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వర్గపోరు, అంతర్గత తగాదాల వల్లే నేడు ఒక్కొక్కరిగా నాయకులపై వేట్లు పడుతున్నాయని, మున్ముందు ఈ ప్రభుత్వ అవినీతి చిట్టా మరింతగా బయటపడటం ఖాయమని స్పష్టం చేశారు.మహిళా సాధికారత, పితృస్వామ్య భావజాల నిర్మూలన అంటూ రాహుల్ గాంధీ వేదికలపై చెప్పే నీతులకు, కాంగ్రెస్ చేతలకు ఏమాత్రం పొంతన లేదని రాంచందర్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలలో మహిళా మంత్రులే లేరని, తెలంగాణలో ఉన్న ఇద్దరు మహిళా మంత్రుల్లో ఒకరిని అర్ధంతరంగా పదవి నుంచి తప్పించారని ఆరోపించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గౌరవం, ప్రాధాన్యత ఇదేనా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం, మహిళా వ్యతిరేక వైఖరి రాష్ట్ర ప్రజల ముందు పూర్తిగా బయటపడ్డాయని స్పష్టం చేశారు.కొండా సురేఖ గారు బీజేపీలో చేరుతున్నారంటూ వస్తున్న వార్తలపై ఆయన స్పందిస్తూ, అవి కేవలం ఊహాగానాలు మాత్రమేనని కొట్టిపారేశారు. విమానాశ్రయంలో ఆమెతో జరిగిన భేటీ కేవలం మర్యాదపూర్వక పలకరింపు మాత్రమేనని, ఆ పలకరింపునకు ఎటువంటి రాజకీయ ప్రాధాన్యత లేదని తేల్చిచెప్పారు. ఎవరినైనా పార్టీలోకి ఆహ్వానించడం, చేర్చుకోవడంపై పూర్తి నిర్ణయాధికారం పార్టీ జాతీయ నాయకత్వం, అధిష్టానం పరిధిలోని అంశమని ఆయన స్పష్టం చేశారు.

# అంతర్గత పోరులో ఉనికి కాపాడుకునేందుకే కాంగ్రెస్ పై బీజేపీ నేతల విమర్శలు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

నిజంగా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలపై బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాకుండా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని నిలదీయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, అనుమతులపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత తెలంగాణ బీజేపీ నేతలపై ఉందన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం నుంచి నిధులు, ప్రాజెక్టులు ఏ విధంగా మంజూరు అవుతున్నాయో తెలంగాణ విషయంలో ఎందుకు అదే విధానం అమలు కావడం లేదో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తేనే తమ ఉనికిని కాపాడుకోగలమని, పార్టీ అధిష్టానం తమను గుర్తిస్తుందని భావించడం సరికాదన్నారు. ప్రతిపక్ష పార్టీగా నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన బీజేపీ నేతలు కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా తెలంగాణ హక్కుల కోసం కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు.గతంలో పదేళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక బకాయిలు పెట్టినప్పుడు బీజేపీ నేతలు ఎందుకు ప్రశ్నించలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ నిలదీశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తూ, పాత బకాయిలను కూడా పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలంగాణకు రావాల్సిన అనేక హామీలు, నిధులు, ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని మంత్రి అన్నారు.ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాలో తెలంగాణకు న్యాయం జరగాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కేంద్రాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో పెద్ద మొత్తంలో ఆదాయం కేంద్రానికి వెళ్తున్నప్పటికీ, తిరిగి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు.తెలంగాణకు పెండింగ్‌లో ఉన్న మెట్రో రైల్,నవోదయ విద్యాలయాలు, కేంద్ర పాఠశాలలు, రీజినల్ రింగ్ రోడ్‌కు సంబంధించిన అంశాలు సహా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అన్ని పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం వెంటనే అనుమతులు, నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర హక్కులను సాధించడంలో బీజేపీ నేతలు ముందుకు రావాలని, అవసరమైతే ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ తీసుకురావాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు.. తెలంగాణ కోసం ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని ప్రశ్నించండి. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడే దమ్ము చూపించండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతు వినాశనం: కాంగ్రెస్ రెండున్నరేళ్లలో రైతు వికాసం - మంత్రి తుమ్మల

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**



బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతు వినాశనం కాంగ్రెస్ రెండున్నరేళ్లలో రైతు వికాసం – మంత్రి తుమ్మల బీఆర్ఎస్ చార్జ్‌షీట్ కాదు.. పదేళ్ల రైతు వ్యతిరేక పాలనపై ప్రజల చార్జ్‌షీట్‌కు సమాధానం చెప్పాలి రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు రుణమాఫీ, రైతుభరోసా, పంటల కొనుగోళ్లు, నష్టపరిహారం.. ప్రతి అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజ మా హయాంలో వరి ఉత్పత్తి పెరిగింది.. సాగు విస్తీర్ణం పెరిగింది. దేశానికే మార్గదర్శకంగా మారిన తెలంగాణ యూరియా యాప్ తెలంగాణ యూరియా యాప్ ను ఆదర్శంగా తీసుకొని కేంద్ర ఎఫ్.ఎఫ్.ఎస్ యాప్ కేంద్రం కొనకపోయినా పంటల కొనుగోళ్లను మా ప్రభుత్వం ఆపలేదు 6000 కోట్లతో మొక్కజొన్న, 2000 కోట్లతో జొన్నలు కొనుగోలు చేసిన ఘనత మా ప్రభుత్వానిది రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి గణాంకాలతో సహా ఇప్పటికే పంపించాము. బ్యాంకులు ఇచ్చిన డేటా ఆధారంగానే రుణమాఫీ చేశాము దేశంలోనే రైతు పంటరుణాలు తక్కువగా ఉన్న రాష్ట్ర తెలంగాణే అని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వమే చెప్పినప్పటికీ.. రుణమాఫీపై మాట్లాడటానికి బీఆర్ఎస్ నాయకులకు ఇంగితజ్ఞానం ఉండాలి. – మంత్రి తుమ్మల

# ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల విజయోత్సవం..

- ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా, ఏటూరునాగారం, వెలుతురు సెప్టెంబర్ 3:**

ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ములుగు జిల్లా ఏటూరునాగారంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క నేతృత్వంలో గురువారం ఘనంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా భారీ సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. ఏటూరునాగారం ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలను ప్రదర్శించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, కార్మికులు, ఆదివాసీలు, గిరిజనులు సహా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఫ్లెక్సీల ద్వారా ప్రజలకు వివరించారు.ర్యాలీ ప్రారంభమైన కొద్దిసేపటికే వర్షం కురిసినప్పటికీ ప్రజలు ఏమాత్రం వెనుకడుగు వేయలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మంత్రి సీతక్కతో కలిసి కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. కురుస్తున్న వర్షంలోనూ కొనసాగిన విజయోత్సవ ర్యాలీ ఏటూరునాగారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. వెయ్యి రోజుల కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజల కష్టాలను పరిష్కరిస్తూ, ప్రతి వర్గానికి అండగా నిలిచేలా ప్రభుత్వం ముందుకు సాగిందన్నారు.గత వెయ్యి రోజుల్లో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి సీతక్క ప్రజలకు వివరించారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు, రైతులకు అందిస్తున్న సహాయం, పేద కుటుంబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా, వైద్య రంగాల్లో చేపట్టిన చర్యలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తున్నాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అంటే కేవలం పాలన చేసే ప్రభుత్వం కాదని, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం పనిచేసే ప్రభుత్వమని మంత్రి సీతక్క అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు.

వెయ్యి రోజుల ప్రయాణం ప్రజల ఆశీర్వాదాలతో విజయవంతంగా సాగిందని పేర్కొన్న మంత్రి సీతక్క, రాబోయే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని మరింత బలపరుస్తూ తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.వర్షంలోనూ భారీ సంఖ్యలో పాల్గొని విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేసిన ఏటూరునాగారం ప్రజలకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతమవుతాయని, ప్రజల సహకారంతో మరింత మెరుగైన తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల విజయోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ ర్యాలీ ఏటూరునాగారం పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణాన్ని నెలకొల్పింది.

# రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు, 16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం



- ఎమ్మెల్యే బలాల కళాశాల అభివృద్ధి కోసం 20 కోట్లు అడిగారు.. 25 కోట్లు మంజూరు చేస్తున్నా
- నేను నిధులు మంజూరు చేస్తా.. కానీ ఏడాదిన్నరలో అభివృద్ధి పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేదే
- విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ఆపరేషన్ సింధూర్ సమయంలో అసదుద్దీన్ ఓవైసీ హిందుస్థాన్ కు మద్దతుగా నిలిచి దేశభక్తి చాటుకున్నారు
- రాజకీయ సిద్ధాంతాలు వేరు కావచ్చు.. దేశ భక్తి విషయంలో అందరం ఒక్కటే
- మీరు కేబుల్ బ్రిడ్జి చూడాలంటే దుర్గం చెరువుకు వెళ్లాల్సి వస్తుంది
- అందుకే మేం మీరాలం చెరువులో 3 కి.మీ మేర కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నాం
- వచ్చే ఎన్నికల్లోగా గౌలి గోడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రోను పూర్తి చేస్తాం
- వచ్చే ఎన్నికల్లో మెట్రోలో వచ్చి మిమ్మల్ని ఓట్లు అడుగుతాం
- హైదరాబాద్ లో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం
- హిందూ, ముస్లిం కలిసి నడిస్తేనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుంది
- ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామంటే బీజేపీ, బీఆరెస్ నేతలు అడ్డుకోవాలని చూస్తున్నారు
- మూసీని అభివృద్ధి చేసి నైట్ ఎకానమీని ప్రోత్సహిస్తాం
- ఇక్కడి పేద ముస్లింలకు ఉపాధి కల్పించేలా చూస్తాం
- నాగోల్ నుంచి ఎల్బీ నగర్ చంద్రాయణ గుట్ట, రాజేంద్రనగర్, శంషాబాద్ వరకు మెట్రోను విస్తరించబోతున్నాం
- నగరాన్ని అన్ని రకాలుగా మేం అభివృద్ధి చేయాలనుకుంటుంటే.. బీజేపీ, బీఆరెస్ అడుగడుగునా అడ్డుకుంటున్నాయి
- ప్రతీ పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత అందిస్తున్నాం
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం
- ఎన్నికలప్పుడే రాజకీయాలు... ఎన్నికలు ముగిసాక అభివృద్ధి ఒక్కటే లక్ష్యం.
- మనందరం కలిసికట్టుగా ఈ నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం

# తెలంగాణ మంత్రివర్గం నుండి కొండా సురేఖ బర్తరఫ్

**ఎమ్మెల్యేగా కొనసాగుతా.. కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదు: కొండా సురేఖ**

తెలంగాణ మంత్రివర్గం నుంచి తనను తొలగించినప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని మాజీ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదని, ఎమ్మెల్యేగా కొనసాగుతూ పార్టీకి, నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు.మంత్రి పదవి నుంచి తొలగించినందుకు తనకు ఎలాంటి బాధ లేదని, అయితే కనీసం సరైన కారణం కూడా చెప్పకుండా తనపై చర్యలు తీసుకోవడంపై అసంతృప్తి ఉందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలకు ఎప్పుడూ కట్టుబడి ఉంటానని చెప్పారు. అయితే తనపై చర్యలు తీసుకోవడానికి దారితీసిన కారణాలను స్పష్టంగా వెల్లడించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తన వివరణ ఇచ్చానని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసేందుకు అపాయింట్‌మెంట్ లభించలేదన్నారు.తనపై చర్యలు తీసుకుంటే బీసీ వర్గాలు ఏకమయ్యే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ''నా బిడ్డ మాట్లాడితే నాకు ఎందుకు శిక్ష వేస్తారు? మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ చెబుతున్నారు. నా కూతురు మాట్లాడిన అంశానికి నాపై చర్యలు తీసుకోవద్దు'' అని కోరారు. తనపై చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కొండా సురేఖ డిమాండ్ చేశారు. ''పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారు?'' అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆమె ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భట్టి విక్రమార్క సతీమణికి సంబంధించిన కమిషన్లపై కూడా ఫిర్యాదులు వచ్చాయని, వాటిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇతర సామాజిక వర్గాలకు చెందిన నాయకులపై ఆరోపణలు వచ్చినప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. మంత్రివర్గంలోని ఇతర సామాజిక వర్గాల నేతలపై కూడా పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని, వాటిపై ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ఆమె ప్రశ్నించారు. ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలు, తనకు ఎదురైన అంశాలపై ఇప్పటికే ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పార్టీ అధిష్ఠానానికి రాతపూర్వకంగా వివరించానని కొండా సురేఖ తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేను కలిసి కోరినట్లు చెప్పారు. తనను రాజీనామా చేయాలని పార్టీ అధిష్ఠానం నుంచి ఎవరూ కోరలేదని ఆమె స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయం కోసం వేచి చూస్తానని, ఎమ్మెల్యేగా కొనసాగుతూ ప్రజలకు సేవ చేస్తానని కొండా సురేఖ పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డి తొలగింపు

- ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద నియామకం

**హైదరాబాద్, వెలుతురు,సెప్టెంబర్ 03:**

తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి చిన్నారెడ్డిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. చిన్నారెడ్డి స్థానంలో ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణిని నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**చిన్నారెడ్డిని ఎందుకు తొలగించారు?**

కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆగస్టు 16వ సొంత పార్టీకే చెందిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి డబ్బులు ఇచ్చి ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్నారంటూ ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వనపర్తి ఎమ్మెల్యే టికెట్ తనకు ఇవ్వాలని రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ చెప్పారని చిన్నారెడ్డి అన్నారు. ఆయన వద్ద డబ్బు లేకపోతే మీరే ఖర్చు పెట్టుకోవాలని ఆదేశించారని పేర్కొన్నారు. అయితే, పార్టీలోని ఎన్నికల కమిటీ డబ్బులకు ఆశపడి తనకు టికెట్ ఇవ్వలేదని ఆరోపించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అవినీతి పార్టీగా మేఘారెడ్డి మార్చారని మండిపడ్డారు. చిన్నారెడ్డి ప్రతిపక్షాలతో కలిసి పార్టీని నష్టపరిచే విధంగా వ్యవహరిస్తూ పార్టీతో పాటు తన



ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని మేఘారెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలకు ఫిర్యాదు చేయడంతో ఆయనను పదవి నుండి తప్పించారు.

# అధికారుల వైఖరి మారాలి.. స్వప్రయోజనాలకు అధికారాలు వాడితే కఠిన చర్యలు



- రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే రైతులను చులకనగా చూస్తే సహించేది లేదు
- సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచితే చర్యలు తప్పవు
- 22-ఏను అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు
- భూ రీ-సర్వేలో రైతుల నుంచి ఒక్క పైసా వసూలు చేసినా కఠిన చర్యలు
- 125 ఏళ్ల తర్వాత చేపడుతున్న సమగ్ర భూ రీ-సర్వేను మూడు దశల్లో పూర్తి చేస్తాం
- రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై ఖమ్మం–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సమీక్షలో మంత్రి పొంగులేటి

**వెలుతురు హైదరాబాద్, కొత్తగూడెం, సెప్టెంబర్ 3:**

రెవెన్యూ శాఖలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే అధికారుల వైఖరి మారాలని, లేకపోతే వారి పదవులు మారే పరిస్థితి వస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు.గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూ రీ-సర్వే, రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు, ఖమ్మం–భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధికారులతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా అధికారాలను క్షేత్రస్థాయికి వికేంద్రీకరించిందని తెలిపారు. ఆ అధికారాలను స్వప్రయోజనాలకు వినియోగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ధరణి వ్యవస్థలో అత్యధిక అధికారాలు కలెక్టర్ వద్దే ఉండేవని, అయినప్పటికీ ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అందుకే భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్ స్థాయి వరకు వికేంద్రీకరించామని తెలిపారు. అయితే క్షేత్రస్థాయి అధికారులు ఆ అధికారాలను ప్రజల సమస్యల పరిష్కారానికి కాకుండా స్వప్రయోజనాలకు ఉపయోగిస్తుండటంతో ఆశించిన ఫలితాలు రావడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### దరఖాస్తులను నెలల తరబడి 'కోల్డ్ స్టోరేజ్'లో ఉంచొద్దు

సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. ప్రజలు, రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. అధికారుల పనితీరు సరిగా లేకపోవడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, ఇది ఎంతమాత్రం కొనసాగడానికి వీల్లేదని హెచ్చరించారు.రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే రైతులు, ప్రజలు కూడా ప్రభుత్వంలో భాగమేనన్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, అధికారుల సౌకర్యం కోసం కాదని స్పష్టం చేశారు. ప్రజల కోసం రూపొందించిన చట్టాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించడం తీవ్ర తప్పిదమన్నారు.రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే రైతులను చులకనగా చూస్తే సహించేది లేదని, అధికారుల వైఖరిలో తక్షణమే మార్పు రావాలని ఆదేశించారు. "ప్రజలే ముఖ్యం.. అధికారులు కాదు" అనే విషయాన్ని ప్రతి అధికారి గుర్తుంచుకోవాలని సూచించారు.ప్రభుత్వంలో బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన ఫైళ్లను పారదర్శకంగా, నిర్ణీత సమయంలోనే క్లియర్ చేస్తున్నామని, మరి కార్యాలయాల్లో చిన్న చిన్న ఫైళ్లను నెలల తరబడి ఎందుకు పెండింగ్‌లో పెడుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారుల సౌకర్యం కోసం చట్టాలు చేయలేదని, కలెక్టర్ స్థాయిలో కూడా నిర్లక్ష్యం జరిగితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

### సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతికి తావులేదు

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరుగుతున్న వ్యవహారాలు ప్రభుత్వానికి తలవంపులు తెస్తున్నాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఎలా పనిచేస్తారని ప్రశ్నించారు. వైఖరి మార్చుకోవాలని, లేదంటే పదవులు మారే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో జరిగే చిన్న విషయమూ తన దృష్టికి వస్తుందని, తనకు ఏమీ తెలియదని అధికారులు భావించవద్దని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని తెలిపారు.

### 22-ఏలో నిజమైన భూములే ఉండాలి

ఇటీవల 22–ఏ అంశం ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధంగా మారిందని మంత్రి అన్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం 22–ఏలో ఉండాల్సిన నిజమైన భూములు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. గతంలో వివిధ ప్రభుత్వాలు జీవోలు, ఉత్తర్వుల ద్వారా క్లియర్ చేసిన భూములను కూడా 22–ఏలో చేర్చడం సరికాదన్నారు. దీనివల్ల మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ప్రభుత్వం భూమిలో కొంత భాగాన్ని మాత్రమే స్వాధీనం చేసుకున్నా, మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. భూ భారతి చట్టం అమల్లోకి వచ్చి 20 నెలలు గడిచినా, ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని మినహాయించి మిగిలిన భూమిని 22–ఏ నుంచి ఎందుకు తొలగించలేదో అధికారులు సమాధానం చెప్పాలని ఆదేశించారు.

### భూ రీ-సర్వేలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ–సర్వే కార్యక్రమాన్ని నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ–అటవీ శాఖల మధ్య ఉన్న భూ వివాదాలు, సరిహద్దు సమస్యలను రీ–సర్వే ద్వారా పూర్తిగా పరిష్కరించాలని అన్నారు. భూములకు స్పష్టమైన హద్దులు నిర్ణయించాలని ఆదేశించారు. భూ భారతి, సాదాబైనామా సమస్యలకు కూడా రీ–సర్వే ద్వారా పరిష్కారం చూపాలని తెలిపారు.అశ్వారావుపేట, దమ్మపేట ప్రాంతాల్లో సర్వేలో నిర్లక్ష్యం చేసిన బాధ్యులైన అధికారులకు ఛార్జ్ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. ఖమ్మంలో భూ సర్వే కోసం ఎకరాకు రూ.500 నుంచి రూ.1,000 వరకు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులపై మంత్రి తీవ్రంగా స్పందించారు. రైతుల నుంచి ఒక్క పైసా కూడా వసూలు చేయకూడదని, డబ్బులు వసూలు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



### మూడు దశల్లో భూ రీ-సర్వే పూర్తి చేయాలి

ప్రతి జిల్లాలో తొలి దశలో 70 రెవెన్యూ గ్రామాలను భూ రీ–సర్వేకు ఎంపిక చేసినట్లు మంత్రి తెలిపారు. నివాస ప్రాంతాలతో సహా మూడు దశల్లో సమగ్ర భూ రీ–సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.తొలి దశను 2026 నవంబర్ నెలాఖరులోగా, రెండో దశను 2027 మార్చి నెలాఖరులోగా, మూడో దశను 2027 జూన్ నెలాఖరులోగా పూర్తి చేయాలని గడువులు నిర్దేశించారు.భూ రీ–సర్వే పూర్తయితే సోదరుల మధ్య కుటుంబ వివాదాలు, కోర్టు పరిధిలోని కేసులు మినహా దాదాపు అన్ని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. సుమారు 125 ఏళ్ల తర్వాత సమగ్ర భూ సర్వే జరుగుతోందని, సర్వేతో సమస్త సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.అధికారులు తమ విధుల్లో అత్యంత ముఖ్యమైన విధి సర్వే అని గుర్తించి, సజావుగా, బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సంతోషంగా, గర్వంగా భావించేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

### ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులకు మంజూరు చేస్తే చర్యలు

ఎల్–1, ఎల్–2, ఎల్–3 జాబితాల్లో ఉండి, ఇల్లు మంజూరై నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాన్ని కొనసాగించాలని మంత్రి ఆదేశించారు. రెండవ జాబితా నుంచి అనర్హులకు ఎలాంటి మంజూరు ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అనర్హులకు ఇల్లు మంజూరు అయితే సంబంధిత కలెక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఒకసారి ఇల్లు మంజూరు చేసిన తర్వాత తిరిగి రద్దు చేయకూడదని, అత్యంత పేదలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్లకు గ్రామానికి రవాణా సహా సిమెంట్ బస్తా ధర రూ.230గా ప్రభుత్వం నిర్ణయించిందని, కంపెనీలతో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. సిమెంట్ లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు సమీప ప్రాంతం నుంచే ఇసుక కేటాయించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. జనగామ కలెక్టర్ రూపొందించిన ఇసుక కేటాయింపు యాప్‌ను పరిశీలించి, అందులోని ఉత్తమ విధానాలు, ఆలోచనలను ఇతర జిల్లాల్లోనూ అమలు చేయాలని సూచించారు.అటవీ ప్రాంతాల నుంచి ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుక తరలించాల్సి వస్తే అటవీ అధికారులు అనుమతులు ఇచ్చి సహకరించాలని, లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న గుడిసెలకు సంబంధించి కొత్త ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే విషయంలో డీఎఫ్ఓలు సహకరించాలని సూచించారు. కొత్తగా అటవీ భూముల ఆక్రమణలను మాత్రం అనుమతించకూడదని స్పష్టం చేశారు. ఇసుక కేటాయింపులో ఎక్కడైనా దుర్వినియోగం జరిగితే వెంటనే రద్దు చేయాలని ఆదేశించారు.

**2-బీహెచ్‌కే ఇళ్ల ఎంపికలో జాప్యం వద్దు**

**2-బీహెచ్‌కే ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను సెప్టెంబర్ 15లోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.**

**అత్యంత పేదలకే 2-బీహెచ్‌కే ఇళ్లు దక్కేలా చూడాలని, అవసరమైతే లాటరీ విధానంలో ఎంపిక చేయాలని సూచించారు.**

## 562 మంది ఎక్సైజ్ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పించినందుకు కృతజ్ఞతలు

- టి. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షుడు, ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం
- ఎం. పి.ఆర్ చంద్రశేఖర్ కార్యదర్శి, తెలంగాణ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 3:**

ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న 562 మంది AES, C I, SI అధికారులు కు బదిలీలు మరియు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు కి, ముఖ్య కార్యదర్శి శ్రీ ఎం.రఘు నందన్ రావు ఐఏఎస్ గారికి ఎక్సైజ్ కమిషనర్ శ్రీ హరికిరణ్, ఐఏఎస్ గారికి ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు టి. లక్ష్మణ్ గౌడ్, కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.చాలాకాలంగా బదిలీలు, పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఎక్సైజ్ శాఖ ఉద్యోగులకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో ఉపశమనం కలిగించిందని వారు పేర్కొన్నారు. ఉద్యోగుల సేవా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బదిలీలు, పదోన్న తులు ఎంతో పారదర్శకంగా కల్పించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ నిర్ణయం ద్వారా ఉద్యోగుల్లో ఆత్మవిశ్వాసం, విధి నిర్వహణ పట్ల మరింత ఉత్సాహం పెరుగుతుందని, శాఖలో పరిపాలనా సామర్థ్యం మరింత మెరుగుపడుతుందని రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించే విధంగా మా ఉద్యోగులు మరింత కష్ట పడతార ని సంఘం నాయకులు అన్నారు.ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగు దల కోసం భవిష్యత్తులో కూడా ప్రభుత్వం , ఉన్నతాధికారులు ఇదే విధంగా సహకరించాలని వారు కోరారు. టి. లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షు డు, ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం ఎం. పి.ఆర్ చంద్రశేఖర్కా ర్యదర్శి, తెలంగాణ ప్రొ హిబిషన్ & ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం

## పీడీ యాక్ట్ అడ్వైజరీ బోర్డు కార్యాలయం దిల్‌కుశా గెస్ట్‌హౌస్‌కు మార్పు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 3:**

పీడీ యాక్ట్ (Preventive Detention Act) కింద కేసుల విచారణకు సంబంధించిన అడ్వైజరీ బోర్డు కార్యాలయాన్ని బేగంపేటలోని గ్రీన్‌ల్యాండ్స్ గెస్ట్‌హౌస్ నుంచి రాజ్‌భవన్ రోడ్‌లోని దిల్‌కుశా గెస్ట్‌హౌస్‌కు మార్చినట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.పీడీ యాక్ట్‌కు సంబంధించిన అడ్వైజరీ బోర్డు కార్యాలయం ఇకపై దిల్‌కుశా గెస్ట్‌హౌస్‌లో కొనసాగుతుందని పేర్కొంది.

పీడీ యాక్ట్‌కు సంబం ధించిన సమావేశాలు, కేసుల విచారణలు ,. ఇతర సంబంధిత కార్యక్రమాలు ఇక నుంచి దిల్ కుశా గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన పీడీ యాక్ట్ విచారణ అడ్వైజరీ బోర్డు కార్యాలయంలోనే నిర్వహించబడతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.ప్రజలు, సంబంధిత అధికారులు , కేసులకు సంబంధించిన వ్యక్తులు ఇకపై పీడీ యాక్ట్ అడ్వైజరీ బోర్డు కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాల కోసం దిల్ కుశా గెస్ట్‌హౌస్‌ను సంప్రదించాలని సూచించింది.

## విదేశాల్లో భారతీయ న్యాయవాదులకు విస్తృత అవకాశాలు: పూజారి నాగేశ్వరరావు

**హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 03:**

భారతీయ న్యాయవాదులకు విదేశాల్లో న్యాయవృత్తిని కొనసాగించేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని ప్రముఖ న్యాయవాది పూజారి నాగేశ్వరరావు అన్నారు. న్యాయవాదులు తమ న్యాయ పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటే అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని సూచించారు.రంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతీయ న్యాయవాదులకు యూకే, యూఎస్, దుబాయ్‌లలో న్యాయవృత్తి అవకాశాలు – ప్రాక్టీస్ విధానం" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూజారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి దేశంలో న్యాయవృత్తికి ప్రత్యేక అర్హతలు, లైసెన్సింగ్ విధానాలు, బార్ పరీక్షలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు ఉంటాయని వివరించారు. ఆయా దేశాల న్యాయవ్యవస్థ, ప్రాక్టీస్ విధానంపై సమగ్ర అవగాహన పెంచుకుని, అవసరమైన అర్హతలు సాధించడం ద్వారా భారతీయ న్యాయవాదులు విదేశాల్లో తమ కెరీర్‌ను నిర్మించుకోవచ్చని తెలిపారు.యూకే, యూఎస్, దుబాయ్‌లలో కార్పొరేట్ లా, కమర్షియల్ లా, ఇంటర్నేషనల్ లా, ఆర్బిట్రేషన్, ఇమ్మిగ్రేషన్, లీగల్ కన్సల్టెన్సీ, కంప్లయెన్స్, లీగల్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ వంటి విభాగాల్లో ఉన్న అవకాశాలను ఆయన వివరించారు. భారతదేశంలో కోర్టు ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులు తమ అనుభవాన్ని అంతర్జాతీయ న్యాయరంగంతో అనుసంధానం చేసుకునే మార్గాలపై కూడా అవగాహన



కల్పించారు.ప్రపంచీకరణ నేపథ్యంలో న్యాయవాదుల వృత్తి పరిధి కేవలం స్థానిక కోర్టులకే పరిమితం కాకూడదని నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ న్యాయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యం, భాషా ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని పేర్కొన్నారు. యువ న్యాయవాదులు విదేశాల్లో న్యాయవృత్తికి సంబంధించిన అవకాశాలు, అర్హతలు, ప్రాక్టీస్ విధానాలపై ముందుగానే అవగాహన పెంచుకుని తమ కెరీర్‌కు సరైన దిశను ఎంచుకోవాలని సూచించారు. ఈ సదస్సు ద్వారా న్యాయవాదులకు అంతర్జాతీయ స్థాయిలో అందుబాటులో ఉన్న అవకాశాలపై స్పష్టమైన అవ గాహన కలిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విప్లవ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వోద్యారపు రవికుమార్, సహాయ కార్యదర్శి మల్లేశం, కోశాధికారి మాధవి, లైబ్రరీ కార్యదర్శి ప్రసాద్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి భీంరావు, సుధా, కార్యవర్గ సభ్యులు నరేష్, సత్యనారాయణ, విజయ్ తో పాటు సీనియర్ న్యాయవాదులు, పలువురుయువ న్యాయవాదు లు పాల్గొన్నారు.



## ఆర్ అండ్ బీ శాఖ పనులపై
# మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 03:**

రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ పనులపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సీఈలు బీవీ రావు, ధర్మారెడ్డి, రాజేందర్, నర్సింగా రావు, రాజేశ్వర్ రెడ్డి, వనజ తదితర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న రోడ్లు, భవనాల అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన కొత్త ప్రాజెక్టులు, పనుల నాణ్యత, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసే అంశాలపై మంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు, రాష్ట్రంలో రోడ్ల మౌలిక వసతులను మరింత బలోపేతం చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేసి, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల గురించే నా ఆలోచన



- పది సంవత్సరాలపాటు బీఆర్ఎస్ పైన పోరాటం చేసిన నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగాలనేది నా ఉద్దేశం
- నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగొద్దు
- ఎవరికి ఏం పదవులు ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది
- మా నాయకుడు రాహుల్ గాంధీ పై నమ్మకం ఉంది ఆయన ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటా
- కొండ సురేఖ అంశం అధిష్టానం దగ్గర ఉంది. అధిష్టానం నిర్ణయమే ఫైనల్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్గ మా సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గార్ల సహకారంతో రోడ్ల అభివృద్ధి చేసుకుంటున్నాం
- త్రిబుల్ ఆర్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ఎక్కువ నష్టపరిహారం చెల్లించేలా చొరవ తీసుకున్నా



- రోడ్ల అభివృద్ధికి గ్రామస్థులు,మీడియా మిత్రులు జర్నలిస్టులు అన్ని శాఖల అధికారులు సహకరించాలి
- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**వెలుతురు మునుగోడు సెప్టెంబర్ 03:**

యాదాద్రి భువనగిరి జిల్లా, మునుగోడు నియోజకవర్గం, నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో 76.20 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్న రోడ్లకు శంకుస్థాపన చేశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు..నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ నుండి చల్మెడ (వయా సర్వేల్, లింగం వారి గూడెం, సాయిగోని బావి) వరకు 32.90 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే డబుల్ రోడ్డు అభివృద్ధి పనులకు,నారాయణపూర్ నుండి సర్వేల్ వరకు (5 కిలోమీటర్లు) 11 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేయనున్న రోడ్డు నిర్మాణ పనులకు,, సర్వేల్ నుండి మునుగోడు మండలం పలివెల(వయా మల్లారెడ్డిగూడెం) వరకు 32.30 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.. గ్రామాల నుండి గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ కూడా 3.75 మీటర్ల వెడల్పుతో ఉండేవని రవాణా సౌకర్యాలు మెరుగై ప్రతి గ్రామంలోకి కార్లు బైకులు బస్సులు వస్తున్న నేపథ్యంలో ఆ రోడ్లని 5.5 మీటర్ల వెడల్పు చేయాలనే ఆలోచనను తానే ప్రభుత్వానికి విన్నవించడంతో ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించడంతో మునుగోడు నియోజకవర్గం లో 5.5 మీటర్ల వెడల్పుతో రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నా మన్నారు... రోడ్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు, మా సోదరుడు ఆర్ అండ్ బి శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారం వల్లే ఈ రోడ్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. రోడ్లను అభివృద్ధి చేసే సందర్భంలో ఆయా గ్రామాల గ్రామస్తుల తో పాటు అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా జర్నలిస్టులు మీడియా మిత్రులు సహకరించాలని కోరారు.. మంత్రివర్గ విస్తరణ అంశం మంత్రి పదవి ఇ చ్చే అంశం అధిష్టానం చేతిలో ఉందని



అధిష్టానం ఏది చెబితే అది ఫైనల్ అని మా నాయకుడు రాహుల్ గాంధీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు.. కొండా సురేఖ అంశం కూడా అధిష్టానం చేతిలో ఉందని అధిష్టానం ఏది చెప్తే అది ఫైనలన్నారు... తాను ఎక్కడ మాట్లాడినా కూడా 10 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ పై కష్టపడిన కార్యకర్తలకు అన్యాయం జరుగొద్దనేది నా ఆలోచన అని, కష్టపడ్డ కార్యకర్తలకు ఆదుకోవాలని అన్నారు.

**మునుగోడు నియోజకవర్గం....**

నారాయణపూర్ మండలం పొర్లగడ్డ తండా నుండి పీసీ తండా క్రాస్ రోడ్డు(వయా కొర్ర తండా) వరకు 5.20 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు,,పొర్లగడ్డ తండా నుండి గరిక గడ్డ తండా వరకు 1.20 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు పొర్లగడ్డ తండాలో శంకుస్థాపన.......కేలోతు తండా నుండి బండలేమునూరు వరకు 6.60 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు కేలోతు తండాలో శంకుస్థాపన చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఘట్టుప్పల్.... నారాయణపూర్ మండలం లచ్చమ్మ గూడెం నుండి గట్టుప్పల్ మండలం అంతంపేట వరకు 10.76 కోట్ల వ్యయంతో నిర్మించే రోడ్డు అభివృద్ధి పనులకు.... గట్టుప్పల్ మండలం అంతంపేట నుండి మర్రిగూడ మండలం శివన్న గూడెం వరకు 13.50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రోడ్ అభివృద్ధి పనులకు అంతంపేటలో శంకుస్థాపన లు చేసిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



# చందన పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 03:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చౌటుప్పల్ లోని చందన స్కూల్లో వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలో నృత్యం చేసి ఆకట్టుకున్నారు. చిన్నారులు



ఉట్లు కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 03:**

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం విద్యార్థులకు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఉట్లు కొట్టడం, ఆనంద తాండవం నృత్యాల తో అందరినీ ఆకట్టుకునే విధంగా వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉట్ల ఉత్సవంలో విద్యార్థులు అందరూ,ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె. మణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి, రషీద్, అలిం, ఉమారాణి , వినోద, పూనం, లావణ్య, ఆసియా, ఫారియా పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజలకు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, సత్యం, న్యాయం కోసం పోరాడే స్ఫూర్తిని అందిస్తుందని మంత్రి పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ, సోదరభావం, ఐక్యత, మానవతా విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా అందించిన కర్మ సిద్ధాంతం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని, ఫలితాన్ని ఆశించకుండా తమ కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించాలనే సందేశం నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లాటరీ లో ఎంపికైన వారి వివరాల పరిశీలన

- 80 మంది అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు
- ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ లో వివరాల నమోదు
- స్వయంగా పాల్గొన్న హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం
- ఆ నాలుగు నియోజకవర్గాల్లో గడువు పెంపు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబరు 3**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో లాటరీ ద్వారా ఎంపికైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలన ప్రక్రియను అధికారులు చేపట్టారు. ఇందు కోసం ప్రత్యేకంగా యాప్ (మొబైల్ అప్లికేషన్) రూపొందించారు. క్యూర్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ లో ఇండ్లను లాటరీ ద్వారా కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రతి నియోజకవర్గంలోను (సికింద్రాబాద్ కంటోన్మెంట్ మినహా) నిర్మిస్తున్న 480 ఇండ్లతో పాటు, వెయిటింగ్ లిస్ట్ గా అదనంగా మరికొంత మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసారు. ఈ విధంగా ఎంపికైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో 80 మంది అధికారుల బృందం పరిశీలిస్తున్నది. హౌసింగ్ బోర్డు తోపాటు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లాలకు చెందిన హౌసింగ్ కార్పొరేషన్ కు చెందిన ఇఇలు, ప్రాజెక్టు డైరక్టర్లు, అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్లు, ఎఇ లు, జూనియర్ అసిస్టెంట్ లతో పాటు వివిధ స్థాయిల్లో ఉన్న సిబ్బంది ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నారు.

**హౌసింగ్ బోర్డు విసి శ్రీ వి పి గౌతం పరిశీలన**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో లాటరీ లో ఎంపికైన దరఖాస్తుదారుల వివరాలను హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో గురువారం నాడు జరిగిన పరిశీలన లో ఆయన పాల్గొన్నారు. లాటరీలో ఎంపికై ప్రస్తుతం బషీర్ బాగ్ లోని షేర్ గేట్ సమీపంలో నివసిస్తున్న వారి ఇంటికి ఆయన వెళ్లారు. ఆ ఇంటిలోని వారి వివరాలను తెలుసుకోవడమే కాకుండా , సేకరిస్తున్న సమాచారం యాప్ లో నమోదు అవుతున్న తీరును పరిశీలించి, అన్ని వివరాలను స్వయంగా తానే యాప్ లో అప్ లోడ్ కూడా చేశారు.

**పరిశీలన ఎందుకంటే....**

ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే సమయంలో ఎటువంటి ధృవపత్రాలను స్వీకరించ లేదు. కేవలం వివరాలను మాత్రమే తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో ఇచ్చిన వివరాల్లోని వాస్తవికతను నిర్ధారించుకోడానికి క్షేత్ర స్థాయి పరిశీలన చేపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ పథకంలో అర్హులైన వారికే ఇండ్లు లభించేలా చూడాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పలు రకాలుగా చర్యలు చేపట్టింది. లాటరీ ద్వారా ఎంపికైన వారి వివరాలపై ఏమైనా అభ్యంతరాలను తెలియచేసే అవకాశం కూడా కల్పించింది. దరఖాస్తుదారుల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ను వినియోగించుకుంటున్నారు. దరఖాస్తు సమయంలో అందించిన సమాచారాన్ని యాప్ కు అనుసంధాన పరచి, వాటిలోని వాస్తవికతను నిర్ధారించుకుంటున్నారు. వీరు అద్దె ఇంట్లో ఉంటున్నారా, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్థితి గతులు (ఆర్ సిసి, రేకుల షెడ్ వంటివి), ఇంటిలో ఉంటున్న వారు ఏం చేస్తున్నారు, వంటి వివరాలతో పాటు, ఎంతకాలంగా ఆ ఇంటిలో నివసిస్తున్నారు మొదలైన అంశాలను అడుగుతూ, యాప్ ద్వారా అక్కడికక్కడే అప్ లోడ్ చేస్తున్నారు. పదేళ్లుగా నివసిస్తున్నారా లేదా, ఒకవేళ 10 ఏళ్లు పూర్తి కాకపోతే, అంతకు ముందు ఎక్కడ నివసించారు తదితర అంశాలపై సమాచారాన్ని సేకరిస్తున్నారు.

ఆయా అంశాలపై ధృవపత్రాలతోపాటు, వారు ప్రస్తుతముంటున్న ఇండ్ల ఫోటోలను కూడా యాప్ లో అప్ లోడ్ చేస్తున్నారు. లాటరీ ద్వారా ఎంపికైన అందరి దరఖాస్తుల పరిశీలనను వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ ప్రక్రియకు దరఖాస్తుదారులు సహకరించాలని హౌసింగ్ బోర్డు అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఆ నాలుగు నియోజకవర్గాల్లో గడువు పెంపు**

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో భాగంగా నాలుగు నియోజకవర్గాల్లో కొనసాగుతున్న డిమాండ్ సర్వే దరఖాస్తుల స్వీకరణ గడువును వారం రోజుల పాటు పొడిగించారు. ఈ పథకంలో భాగంగా తొలుత 16 నియోజకవర్గాల్లో దరఖాస్తులను ఆహ్వానించి, వాటి కేటాయింపు లాటరీ ప్రక్రియను కూడా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ నియోజకవర్గాలకు అదనంగా ముషీరాబాద్, గోషామహల్, ఎల్.బి.నగర్, చంద్రాయణ గుట్ట నియోజకవర్గాల ప్రజల నుంచి కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రత్యేకంగా మరో నోటిఫికేషన్ ఆగస్టు 16 వ తేదీన విడుదల చేశారు.

దరఖాస్తులను సెప్టెంబరు 3 వ తేదీ వరకు సమర్పించవచ్చని ప్రకటించారు. అయితే గడువు పెంచాలంటూ వివిధ వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోనికి తీసుకున్న అనంతరం గురువారం నాటితో ముగియనున్న,

ఈ గడువును సెప్టెంబర్ 10 వ తేదీ వరకు పొడిగించినట్లు హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ విపి గౌతం తెలిపారు. అల్పాదాయ వర్గాల ప్రజల సొంత ఇంటి కలను నిజం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ పథకంలో ఇండ్లు పొందేందుకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆరుట్ల గ్రామంలో కుటుంబ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం విద్యార్థులు

**మంచాలవెలుతురు సెప్టెంబర్ 03:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యా లయం కళాశాల ఆఫ్ కమ్యూనిటీ సైన్స్‌లోని ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు గ్రా మీణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆరుట్ల గ్రామప్రజలకు కుటుంబ నియంత్రణదాని ప్రా ముఖ్యత ప్రయోజనాలు మరియు వివిధ పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా కుటుంబ నియంత్రణ అనేది కేవలం జనాభా నియంత్రణకు సంబంధించినఅం శం మాత్రమే కాదని కుటుంబ ఆరోగ్యం తల్లి శిశుసంక్షేమం ఆర్థిక స్థిరత్వం మరియు బాధ్యతా యుతమైన కుటుంబ జీవితానికి సంబంధించిన ముఖ్యమైన అంశమని విద్యార్థులు వివరించా రు దంపతులు తమకు కావలసిన పిల్లల సంఖ్య పిల్లల మధ్యవ్యవధి గర్భధారణ సమయంవం టి విషయాల్లో స్వచ్ఛందంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడం కుటుంబ నియంత్ర ణలో ప్రధానమని తెలిపారు పిల్లల మధ్య తగినంత వ్యవధి ఉండటంవల్ల తల్లికి ప్రసవానం త రం కో లుకోవడానికి శిశువు సంరక్షణకు మరియు కుటుంబ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అ వకాశం లభిస్తుందని వివరించారు అలాగే అనుకోని లేదా సమయాని కిముందే జరిగే గర్భధార ణలను నివారించడంలో కుటుంబ నియంత్రణ పద్ధతులు సహాయపడతాయని తెలిపారు అ నంతరం కుటుంబ నియంత్రణ పద్ధతులను తాత్కాలిక పద్ధతులు మరియు శాశ్వత పద్ధ తులు గా వివరించారు తాత్కాలిక పద్ధతుల్లో కండోములు గర్భనిరోధక మాత్రలు గర్భాశయంలో అమ ర్చే గర్భనిరోధక పరికరం ఐయుసిడి ఇంజెక్షన్ ఆధారిత గర్భనిరోధక పద్ధతులు తదితరాలుఉ న్నాయని తెలిపారుశాశ్వత పద్ధతుల్లో మహిళా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స మరియు పు రుషుల వాసెక్టమీ వంటి పద్ధతులు ఉన్నాయని వివరించారు కండోములు అనుకోని గర్భధారణ ను నివారించడంతో పాటు లైంగికంగా సంక్రమించే



కొన్ని అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పించ డంలో కూడా సహాయ పడతాయని విద్యార్థులు వివరించారు ప్రతి గర్భనిరోధక పద్ధతికి ప్రత్యేక ప్రయోజనాలు పరిమితులు ఉండవచ్చని కాబట్టి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వై ద్యులు లేదా ఆరోగ్య కార్యకర్తల సలహాతో సరైన పద్ధతిని ఎంచుకోవడం ముఖ్యమనిసూచించా రుఅదేవిధంగా కుటుంబ నియంత్రణకు సంబంధించిన అపోహలు అనవసర భయాలు తొలగిం చుకోవాలని భార్యాభర్తలు పరస్పరంచర్చించుకుని నిర్ణయం తీసుకోవాలని అవగాహన కల్పిం చారు కుటుంబ నియంత్రణ సేవలు ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో వివిధ స్థాయిల్లో అందుబాటు లో ఉన్నాయని అవసరమైనప్పుడు సమీపంలోని ఆరోగ్య కేంద్రం లేదా ఆరోగ్య సిబ్బందిని సంప్ర దించాలని సూచించారు ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామప్రజలు చురుకుగా పాల్గొని కుటుం బ నియంత్రణ పద్ధతులు వాటి ప్రయోజనాలు మరియు ఆరోగ్యపరమైన అంశాలపై తమ సందే హాలను విద్యార్థులను అడిగి నివృత్తి చేసుకున్నారు ఆరోగ్యకరమైన కుటుంబం ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను ఈకార్యక్రమం ద్వారా ప్రజలకు తె లియజేశారు

## సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- **జేఏసీ చైర్మన్ ఊటు యశ్వంత్, కన్వీనర్ డా. రామారావు**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 03:**

సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ పోస్టర్ ను తెలంగాణ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి (TGEJAC), రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో IDOC, కొంగరకలాన్‌లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా TGEJAC రంగారెడ్డి జిల్లా చైర్మన్ యశ్వంత్ మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ కార్యాచరణలో భాగంగా 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా ఉద్యోగస్తులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి జిల్లా TGEJAC కన్వీనర్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం అధికారము లోకి వచ్చిన 6 మాసాలలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయమని ప్రభుత్వాన్ని కోరారు. సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, నాలుగవ తరగతి ఉద్యోగులు, కార్మికులు మరియు పెన్షనర్లు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, తమ నిరసనను బలంగా వినిపిద్దామని తెలియజేసి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఉద్యోగులు,ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సెప్టెంబర్ 10 లో జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా కో కన్వినర్ యమ్. శ్రీను, కో చైర్మన్లు గోపాల్, రమేష్, డేవిడ్, గోపాల్ జి, శాంతి శ్రీ, వైస్ చైర్మన్లు నూతనకంటి వెంకట్, సైదమ్మ, రాకేష్, జమ కుశాల్, మల్లారెడ్డి, రంగయ్య,గోపాల్, వెంకటస్వామి, పరమేష్ , మహేష్, సంతోష్, ప్రమీల, పాల్గొన్నారు.

## సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

**రంగారెడ్డి జిల్లా, వెలుతురు సెప్టెంబర్ 3:**

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి సరూర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, రోగుల హాజరు, ఓపీ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, ప్రసూతి శిశు ఆరోగ్య సేవలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల పై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, అందుబాటులో ఉన్న అన్ని సేవలను ప్రజలకు తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి సూచించారు.



## 1000 రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజల హర్షం : ఘనంగా బైక్ ర్యాలీ



**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 03:**

కాంగ్రెస్ ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. 283వ డివిజన్ డీ మార్ట్ నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజిగిరి వైస్ ప్రెసిడెంట్ బి. శివకుమార్, 283వ డివిజన్ ప్రెసిడెంట్ కనకరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జైరామ్, 281వ డివిజన్ అధ్యక్షుడు జలీల్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిమి రెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కార్యం ప్రకాష్, మైనారిటీ అధ్యక్షుడు అజర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురళీ, భాస్కర్, వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, నీల గుప్త, లక్ష్మీ రెడ్డి, లక్ష్మీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ హామీల బాకీలపై :బీఆర్ఎస్ మహాధర్నా.

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 03:**

గురువారం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి మండల కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ కార్డు హామీల ప్రకారం రావాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధించిన "బాకీ కార్డు"ను బాచుపల్లి మండల తహసీల్దార్ (MRO) కి సమర్పించడం జరిగింది.రైతు భరోసా, రైతు రుణమాఫీ, విద్యార్థులకు విద్యా భరోసా, మహిళలకు నెలకు రూ.2,500, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12,000, వృద్ధులు మరియు దివ్యాంగులకు పెన్షన్ పెంపు, కళ్యాణలక్ష్మి–షాదీ ముబారక్‌తో పాటు తులం బంగారం వంటి ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని.ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది."ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీసి అడగాలి" అని పిలుపు నివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,మాజీ కార్పొరేటర్లు, తెలంగాణ



ఉద్యమ నాయకులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు మరియు బీ ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

## కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 03:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 291వ డివిజన్ షాపూర్ నగర్ పరిధిలోని కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి రూ.18 లక్షల నిధులు మంజూరు కాగా, ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మల్టీపర్పస్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, కళావతి నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు



పలకృష్ణ, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ సెక్రటరీ సంతోష్, గాదె వినోద్, కాలనీ సీనియర్ నాయకులు రజితా రత్నం, రజాక్, కృష్ణ, బుచ్చయ్య పతి, అచ్చమ్మ, నరసమ్మ, సంపంగి వెంకటేష్, యాదమ్మ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలన

# పూర్తయిన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఘనంగా సంబరాలు**

**ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 03:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి1,000 రోజులు పూర్తైన సం దర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు సంబురాలు నిర్వహించారు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమ ల్‌రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో కీలక అభివృద్ధి కార్యక్రమాలు ఊహించనిస్థాయిలో అమలవుతున్న సంక్షేమపథకాల పట్ల పార్టీనాయకులు కార్యకర్తలు విజయోత్సవాలు జ రుపుకున్నారు ఇబ్రహీంపట్నం నియోజకర్గ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలోముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకుపాలా భిషేకం చేసి ఉత్సవాలు జరిపారు తుర్కయంజాల్ చెరువుకట్ట వద్ద మున్సిపల్ కార్యాలయం ముందు అంబేడ్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధా రాంరెడ్డి నేతృత్వంలో పార్టీ నేతలు వేడుకలు నిర్వహించారు ఆదిభట్లలో సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అటు మంచాల మండల కేంద్రంలో పార్టీనాయకులు కార్యకర్తలు



మంచాల మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం1000 రోజుల ప్రజాపాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీనాయకులు

సంబురా లు నిర్వహించారు పదేళ్ల కుటుంబనిర్బంధ బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజలుస్వేచ్ఛగా జీవించలేని గడీల పాలననకు విముక్తి లభించి వెయ్యిరోజులు గడిచిందని కాంగ్రెస్ నేతలుఅ న్నారు పోలీసుల నిర్బంధాలు ఆంక్షలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాకాంక్షల మేరకు ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు ప్రియతమ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి సారథ్యంలో నియోజకవర్గానికి అగ్రతాంబూలం మల్‌రెడ్డి రంగారెడ్డి సారథ్యంలో ఇబ్రహీం ట్నం నియోజకవర్గానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని కాంగ్రెస్ నేతలు తెలిపారు గత దశాబ్దానికి పైగా కాలంగా ఇక్కడి నుంచి గెలిచినవారు తమ స్వార్థ ప్ర యోజనాలపై మాత్రమే దృష్టి సారించారని ఆరోపించారు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి లేని విధంగా ఇబ్రహీంపట్నం ప్రాంతానికి నిధులు తెచ్చిఅభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మల్‌రెడ్డి రంగా రెడ్డి మార్చుతున్నారని చెప్పారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురునాథ్‌రెడ్డి కాంగ్రె స్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ (మామ)మాజీ జడ్పీటీసీ భూపతిగల్ల మహిపాల్ సీ నియర్ నేతలు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి రమాకాంత్ రెడ్డి కాంగ్రెస్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పాండు రం గా రెడ్డి బి బ్లాక్ ప్రెసిడెంట్ భాస్కరాచారి మహిళా నేతలు కొత్తకుర్మ మంగమ్మ.గుండమోని జయమ్మ ఇబ్రహీంపట్నం మంచాల మండలాల పార్టీ అధ్యక్షులు రవాణమోని లింగం ముదిరాజ్ ఎద్మ నరేందర్‌రెడ్డి ఇబ్రహీంపట్నం టౌన్ పార్టీ అధ్యక్షు లు గౌస్‌పాష డివిజన్ల అధ్యక్షులు శ్రీనివాస్ ఐలయ్య రజినీకాంత్ యూత్‌కాంగ్రెస్ ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు



ఆదిభట్ల మున్సిపల్ కార్యాలయంముందు సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

సికిందర్‌రెడ్డి అయన్‌పటేల్ కౌ న్సిలర్లు వివిధ గ్రామాలు సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు పార్టీనేతలు కార్యకర్తలు



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో సంబరాలు జరుపు కుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెద్దఎత్తున పా ల్గొన్నారు.



తుర్కయాంజల్‌లో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన వార్డు మెంబర్ మరియు కార్యకర్తలు

**నూతనకల్ సెప్టెంబర్ 3 (వెలుతురు )**

మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు మెంబర్ ఇరుగు మల్లేష్ గురువారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్



కనకటి వెంకన్న మాజీ వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ చుడి లింగారెడ్డి మన్యం సైదులు ఏర్పుల కిరణ్ కనకటి లింగయ్య మన్యం రమేష్ సుధాకర్ మల్లేష్ ఉపేందర్ నగేష్ లింగయ్య ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని వెయ్యి మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం

- **జాతీయ స్థాయి పోటీకి ఎంపికైన తోటకూరి శివాని**

**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 03:**

ఈనెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో జరిగిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తోటకూరి శివాని వెయ్యి మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి



పోటీకి ఎంపికైనందుకు కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, వ్యాయామ విభాగం అధిపతి డాక్టర్ ఎం.రవీందర్ రావుతో పాటు అధ్యాపకులు అభినందించారు. ఈనెల 16 నుండి 18 వరకు పాండిచ్చేరిలోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉప్పలంనందు నిర్వహించే 37వ సౌత్ జోన్ జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో శివాని తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నదని వారు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**రామన్నపేట వెలుతురు సెప్టెంబర్ 03:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలయందు నూతనంగా విచ్చేసిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి ఎందరో విద్యార్థులు ఈ కళాశాలలో చదివి ఉన్నత రంగాలలో స్థిరపడ్డారని, ఇటువంటి కళాశాలలో ప్రథమ సంవత్సరమునందు చేరిన విద్యార్థులందరు కూడా ఈ కళాశాలలోని సకల సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ, అన్ని రంగాల్లో రాణిస్తూ కళాశాలకు క్రమం తప్పకుండా హాజరై అధ్యాపకులు చెప్పే పాఠాల్ని శ్రద్ధగా వినాలని కోరారు. అదేవిధంగా క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా బాగా చదివి ఉన్నత లక్ష్యాల్ని సాధించడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ఆయా విభాగాల అధిపతులు ఎన్ఎస్ఎస్, ఎన్సిసి ఇన్చార్జి లు వారివారి విభాగాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్.రత్న మంజుల, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. కిషన్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. లక్ష్మీ నీలిమితో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు చేపట్టాలి



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 03:**

హైదరాబాద్ వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి వినతి చైర్మన్ చెరుకు నాగభూషణం కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి ఆధ్వర్యంలో ప్రతినిధులు రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్‌ను కలిసి దివ్యాంగుల సంక్షేమం, హక్కుల అమలుకు సంబంధించిన పలు కీలక అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూదివ్యాంగుల విద్య, ఉపాధి, సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రతినిధులు కోరారు.ప్రధానంగా స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి దివ్యాంగ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించాలి. ప్రభుత్వ శాఖల్లోని బ్యాక్‌లాగ్ దివ్యాంగుల ఉద్యోగ ఖాళీలను గుర్తించి, ప్రత్యేక నియామకాలు చేపట్టేందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలి. దివ్యాంగుల హక్కుల చట్టం–2016 (ఆర్ పి డబుల్ డి _ఏ ఎస్ టి )ను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.డీఎస్సీ/నియామక ప్రక్రియల్లో దివ్యాంగుల 4 శాతం రిజర్వేషన్ను నిబంధనల ప్రకారం అమలు చేసి, వారికి న్యాయం చేయాలి.దివ్యాంగులకు విద్య, ఉపాధి, శిక్షణ, సంక్షేమ పథకాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలి. ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ప్రతినిధులు కోరారు .

ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర ఫోరం సహాయ కార్యదర్శి మోదాల సైదులు యాదవ్ , రాగం శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి సభ్యులు కొమరమల్లు యాదవ్ వాంకుడోత్ లాల్ సింగ్ , కరుణాకర్ , వేణు గౌడ్, గోపాల్ దివ్యాంగుల హక్కుల సాధన కోసం కోసం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**మునుగోడు,సెప్టెంబర్ 3 (వెలుతురు):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ భవన్‌లో పందుల మల్లేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా నందిపాటి కృష్ణ, అధికార ప్రతినిధిగా దుబ్బ రవి, ప్రధాన కార్యదర్శిగా దర్శనం నాని, ఉపాధ్యక్షుడిగా పందుల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొమిరే స్వామి, మాజీ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించిన నేపథ్యంలో మాదిగల హక్కులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ గ్రామస్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేసి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సంఘ కార్యకలాపాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అక్టోబర్ 7న అమరావతిలో నిర్వహించనున్న జాతీయ సదస్సుకు మాదిగలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దుబ్బ గోపాల్, పగడాల నాగయ్య, దుబ్బ భాస్కర్, బోయపర్తి యాదయ్య, బోయపర్తి సురేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- **ముఖ్య అతిథిగ హాజరైన రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా,, జి.లక్ష్మీనరసింహారెడ్డి.**

**మోత్కూరు, సెప్టెంబర్ 3, వెలుతురు :**

రక్తదానం మహాదానం అనడమే కాకుండా దాని ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఏటా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ ఉపాధ్యాయులు అభినందనీయులని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎస్‌యూటీఎఫ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ ఒక వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా టీఎస్‌యూటీఎఫ్ గత 15 ఏళ్లుగా ప్రతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించడం



ప్రశంసనీయమన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తించాలని అన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడంతోపాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. గత 15 ఏళ్లుగా ప్రతి సంవత్సరం సుమారు 50 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి, ఇప్పటివరకు 800కుపైగా యూనిట్ల రక్తాన్ని సేకరించి రెడ్‌క్రాస్ సంస్థకు అందజేసినట్లు తెలిపారు. గురువారం నిర్వహించిన శిబిరంలో 52 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు వెల్లడించారు. రక్తదాతలను ప్రోత్సహించేందుకు నిర్వహించిన లక్కీడ్రాలో ముగ్గురు విజేతలను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున నగదు బహుమతులను టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టి.సత్యనారాయణ, ఎస్ఐ కె.సతీష్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింహ, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఎం.దామోదర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏ.వెంకటాచారి, జిల్లా కార్యదర్శి కొణతం శ్రీనివాస్, మోత్కూరు, ఆత్మకూరు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య, ఎలిమినేటి సోమయ్య, దొడ్డి రవి, రెడ్‌క్రాస్ మోత్కూరు శాఖ అధ్యక్షుడు ఓ.సత్యనాథ్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి, అహ్మద్, చేతరాశి అంజయ్య, చేపూరి అనిల్, గుండు ప్రసాద్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు భాస్కరాచారి, టాప్రా జిల్లా నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు యామగాని బుగ్గయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.వనిత పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ రైతుల ధర్నా

- **నాణ్యమైన విద్యుత్ సరఫరా, రైతు బీమా కొనసాగింపు, యూరియా సరఫరా, దేవాదుల నీటితో చెరువులు నింపాలని డిమాండ్.**

**గుండాల, సెప్టెంబర్ 3:(వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగానికి నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని, రైతుల సంక్షేమానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని కోరారు. అలాగే యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ఎలాంటి యాప్‌లు, ఆన్‌లైన్ ప్రక్రియలతో సంబంధం లేకుండా అవసరమైన




మేరకు యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.గుండాల మండలంలోని చెరువులు, కుంటలకు దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని అందించి వాటిని నింపాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. నీటి లభ్యత పెరిగితే రైతులకు సాగునీటి ఇబ్బందులు తగ్గడంతో పాటు భూగర్భజలాలు కూడా పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధర్నా సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు విద్యుత్, ఎరువులు, సాగునీరు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, మందడి రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు. నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



## సీతారాంపురంలో సీతారామచంద్రస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వానం

**గుండాల, సెప్టెంబర్ 3 (వెలుతురు):**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో లక్ష్మణ మూలమూర్తుల మరియు నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జాలిగామ చలపతిరావు తెలిపారు.త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సర దక్షిణాయన వర్ష ఋతువు శ్రావణ మాస బహుళ నవమి తేదీ 05-09-2026 శనివారం రోజున ఉదయం గం. 10-32 ని.లకు మృగశిర నక్షత్రయుక్త తులాలగ్న సుముహూర్తమున ప్రతిష్ఠా కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.తేది 04-09-2026 శుక్రవారం: ఉదయం 09 గంటలకు శాంతిపాఠం, నిత్యహవనము, మూలమంత్ర హోమము, పూర్ణాహుతి, నవకలశస్థాపనం, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 04 గంటలకు వాస్తు హోమము, బలి. సాయంత్రం 06 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, మూలమంత్ర హవనం, పూర్ణాహుతి, మూలమూర్తులకు, నూతన ధ్వజస్తంభమునకు ధాన్య, ఫల, పుష్ప, శయ్యా, అధివాసములు, తీర్థప్రసాద వితరణ.తేది 05-09-2026 శనివారం: ఉదయం 08 గంటలకు శాంతి పాఠం, తత్వన్యాస హోమము, మహాపూర్ణాహుతి. ఉదయం గం. 10-32 ని.లకు తులాలగ్న సుముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి మరియు నూతన ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ఠాపన జరుపబడును. తదనంతరము శాంతి కళ్యాణం, ప్రథమ ఆరాధన. మధ్యాహ్నం గం. 12-30 ని.లకు ప్రథమ దర్శనం, అనంతరం అన్నప్రసాద వితరణ. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ చైర్మన్ జాలిగామ చలపతిరావు, అర్చకులు ప్రతాపురం వేణుగోపాలాచార్యులు, కాళీ పద్మ వెంకన్న సర్పంచ్, ఉప సర్పంచ్, కమిటీ సభ్యులు మల్లిపెద్ది సోమిరెడ్డి, చిలుకూరి మోహన్, వల్లందాస్ ప్రభాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆక్రమణలు తొలగించండి.. రోడ్లను విస్తరిస్తాం!

- జహీరాబాద్‌లో హనుమాన్ మందిర్, లతీఫ్ రోడ్లకు మహర్దశ...
- 40 అడుగులకు రోడ్ల విస్తరణ.. ఆక్రమణల తొలగింపునకు గడువులు...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో రహదారుల విస్తరణకు మున్సిపాలిటీ చర్యలు ముమ్మరం చేసింది. పట్టణంలోని హనుమాన్ మందిర్ రోడ్డు, లతీఫ్ రోడ్లను 40 అడుగుల మేర విస్తరించేందుకు అధికారులు నిర్ణయించారు. రహదారులకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్ల విస్తరణ పనులు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించారు.ఈ మేరకు మున్సిపల్ సమావేశ కార్యాలయంలో స్థానిక వ్యాపారులు, దుకాణదారులతో మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరిగిన సమావేశంలో రోడ్ల విస్తరణకు సంబంధించిన అంశాలను కమిషనర్ వివరించారు. ఆక్రమణల కారణంగా రహదారులు ఇరుకుగా మారి ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.హనుమాన్ మందిర్ రోడ్డును 40 అడుగుల మేర విస్తరించేందుకు అక్కడి ఆక్రమణదారులు సెప్టెంబర్ 6వ తేదీలోగా ఆక్రమణలను తొలగించేందుకు అంగీకరించినట్లు కమిషనర్ తెలిపారు. అదేవిధంగా లతీఫ్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణదారులు సెప్టెంబర్ 7వ తేదీలోగా ఆక్రమణలను తొలగించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.రోడ్ల విస్తరణతో పట్టణంలో



ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు వాహనదారులు, పాదచారులకు రాకపోకలు సులభతరం అవుతాయని అధికారులు పేర్కొన్నారు. వ్యాపారులు, దుకాణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించి మున్సిపాలిటీకి సహకరించాలని కమిషనర్ జి. ప్రభాకర్ కోరారు.పట్టణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న రోడ్ల విస్తరణ పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక వ్యాపారులు, దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.



# 6న మానవ హక్కు సంస్థ ఆధ్వర్యంలో విద్యా హక్కుపై అవగాహన సదస్సు

- సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సదస్సుకు సంస్థ చైర్మన్ నవోదయ సిద్దార్థ రాక
- సదస్సును జయప్రదం చేయాలని పిలుపు

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 3:**

సంగారెడ్డి జిల్లా :- విద్యా వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు, విద్యా హక్కు చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో మానవ హక్కు సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు, ఉపాధ్యక్షులు టి. కుమార్ తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో జైత్ర ఆసుపత్రి పైన ఉన్న పూలే మార్ట్, మహిళా ప్రాంగణంలో ఈ సదస్సు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థ, విద్యా హక్కు చట్టం, విద్యార్థులు, ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగంలో ఎదురవుతున్న సమస్యలపై సదస్సులో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ చైర్మన్, ప్రొఫెసర్ నవోదయ సిద్దార్థ, సంస్థ సలహాదారులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు వెంకట్ దాస్, వెంకట రమణ, మొయినుద్దీన్, రమేష్, మోహన్, విజయ్, అన్వర్ ఖాన్, స్వామిదాస్, హైకోర్టు న్యాయవాది పుట్ట పద్మారావులతో పాటు ప్రముఖ విద్యావేత్తలు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యా హక్కులపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సును జయప్రదం చేయడానికి సంస్థ బాద్యులు, ప్రజాస్వామ్య ఉపాధ్యాయులందరూ,



ప్రజాస్వామ్య ఉపాధ్యాయుల సంఘం బాద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కార్యదర్శులు ఎన్. ఆనంద్, దత్తా రెడ్డి, డాక్టర్ బాబు రావు, డాక్టర్ డి. ఓంప్రకాష్, గాలి రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్దు రావణ్

- బహుజన రాజ్యాధికారమే లక్ష్యం....
- హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాటం...
- భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి సిద్దు రావణ్...

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్దు రావణ్ నియమితులయ్యారు. భీమ్ ఆర్మీ చీఫ్, ఆజాద్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్, జాతీయ అధ్యక్షుడు వినయ్ రతన్ సింగ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు సిద్దు రావణ్ తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడిగా తనను నియమించిన భీమ్ ఆర్మీ జాతీయ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిద్దు రావణ్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కాన్షీరాం తదితర మహాపురుషుల ఆశయాల సాధన కోసం భీమ్ ఆర్మీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. బహుజన రాజ్యాధికారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని బహుజనుల అడ్డాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణను నీలి



జెండా రాష్ట్రంగా మార్చే దిశగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. రాష్ట్రంలో భీమ్ ఆర్మీని విస్తృతంగా బలోపేతం చేసి బహుజనుల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతామని సిద్దు రావణ్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం: మాణిక్‌రావు

- యూరియా కోసం రైతుల పడిగాపులు...
- రైతుబంధు, రైతుబీమాపై నిర్లక్ష్యం...

**జహీరాబాద్ వెలుతురు , సెప్టెంబర్ 03:**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆరోపించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా జహీరాబాద్‌లో నియోజకవర్గ రైతులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ వద్ద వ్యవసాయం, సాగునీరు, యూరియా కొరత, రైతుబీమాపై రైతు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మాణిక్‌రావు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు సకాలంలో అందకపోవడం, రైతుబీమా అమలులో నిర్లక్ష్యం, సాగునీటి ప్రాజెక్టులపై శ్రద్ధ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.షాపుల్లో లేని యూరియా యాపుల్లో ఉంటుందా? అంటూ ప్రశ్నించిన ఆయన.. యూరియా కొరతను వెంటనే నివారించి రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్



చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.



# సంత్ రవిదాస్ చిత్రపటంపై సిరా చల్లడంపై జిల్లా వ్యాప్తంగా బిజెపి ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో నిరసనలు

- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం... బిజెపి శ్రేణుల అరెస్ట్...

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 03:**

నల్గొండ జిల్లా కేంద్రంలో బీజేపీ కార్యాలయం,తో పాటు జిల్లా అధ్యక్షుడు డా. నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేసి , ఈ సందర్భంగా కార్యాలయంలో ఉన్న ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, సామాజిక సంస్కర్త సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్ల సిరా చల్లడాన్ని నిరసిస్తూ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం రోజున కరీంనగర్ జిల్లావ్యాప్తంగా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి , ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. పలు ప్రాంతాల్లో బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు. చొప్పదండి కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ గుండాగిరి , దౌర్జన్యాలకు పాల్పడుతుందని , దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. నల్గొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసంలోకి కాంగ్రెస్ గుండాలు చొరబడి వస్తువులన్నీ ధ్వంసం చేయడమే కాకుండా ఆ సమయంలో ఇంట్లో ఉన్న వర్షిత్ రెడ్డి తల్లిపై కూడా భౌతిక దాడి చేయడంతో ఆమెకు గాయాలపాలై గుండెపోటు కూడా గురైం దన్నారు. అంతేకాకుండా దాడుల సమయంలో కార్యాలయంలో ఉన్న మహనీయులు సంత్ రవిదాస్ జీ చిత్రపటంపై కాంగ్రెస్ దుండగులు నల్ల రంగు చల్లి ,ఆ మహనీయునీ ఇలా అవమానించడం తగదన్నారు . దళిత సమాజం , సమాజంలోని అన్ని వర్గాల మనోభావాలను కాంగ్రెస్ తీవ్రంగా గాయపరిచిందన్నారు. సంత్ రవిదాస్ చిత్రపటాన్ని అవమానించిన వారిపై సమగ్ర విచారణ జరిపి, చట్ట నిబంధనల ప్రకారం ఎస్సీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిందితులందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను కాలరాస్తోందని, దాడులు చేసిన వారిని వదిలేసి పరామర్శించడానికి వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును అరెస్టు చేయడం పై ఆయన మండిపడ్డారు.



**తిమ్మాపూర్ లో దిష్టిబొమ్మ దహనం**

బిజెపి తిమ్మాపూర్ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఎలుకపెల్లి స్వామి , జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా ఈసీ మెంబర్ బుట్ల శ్రీనివాస్, మువ్వరపు సంపత్ మండల జనరల్ సెక్రెటరీ గొట్టిముక్కల తిరుపతిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపా ధ్యక్షులు బోనాల మోహన్ ,బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దుర్శేడ్ రమేష్ సీనియర్ నాయకులు తమ్మన వేణి రాజు యాదవ్ ,బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,వరకోలు సమ్మయ్య ,వేల్పుల ఓదేలు జంగా సునీల్ రెడ్డి ,జాడి రాజు, ప్రదీప్ రెడ్డి ,హరిదాస్ ,పాశం అజయ్, అనిల్ ,అజయ్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లపై అధికారుల ఒత్తిడి తొలగించాలి

- పెండింగ్‌లో ఉన్న బి ఎల్ ఓ పారితోషికాన్ని వెంటనే చెల్లించాలి – చిరంజీవి

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 03 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం లో మానూర్ అంగన్వాడీ టీచర్లకు కేటాయించిన బి ఎల్ ఓ విధుల విషయంలో అధికారుల ఒత్తిడిని వెంటనే తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న బి ఎల్ ఓ పారితోషికాన్ని తక్షణమే చెల్లించాలని ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (టి యు సి సి) ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా టి యు సి సి నాయకులు చిరంజీవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తమ విధులతో పాటు బి ఎల్ ఓ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారని, అయినప్పటికీ వారికి రావాల్సిన పారితోషికం ఇంకా పెండింగ్‌లో ఉండటం బాధాకరమన్నారు. బి ఎల్ ఓ విధులు నిర్వహించే అంగన్వాడీ టీచర్లపై ఎలాంటి



అనవసర ఒత్తిడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో బి ఎల్ ఓ లు విధులు నిర్వహించే సమయంలో ప్రజలు కూడా సహకరించే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ట్రైనర్ కలెక్టర్ ప్రతిభ శేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో బి ఎల్ ఓ లకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల న్యాయమైన సమస్యలను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విద్యాసాగర్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గోపాల్, కాజా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే బి ఎల్ ఓ విధుల్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు వినకుమారి, పూలమ్మ, లక్ష్మి, లలిత, శశికళ, శోభ, సునీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫామ్, షూస్, బెల్ట్‌ల పంపిణీ

**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 03 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని ఆదర్శ అమ్మ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, షూస్, బెల్ట్‌లను పంపిణీ చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ మల్లేశ్వరి, ప్రధానోపాధ్యాయులు రాములు రాథోడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,



విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో సాయిని మల్లేశం కు ఘన సన్మానం...

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 03:**

కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా సాయిని మల్లేశం నియమితులైన అనంతరం వ్యక్తిగత పనులపై గురువారం రోజున మొదటిసారిగా కరీంనగర్ కోర్టుకు విచ్చేసిన నేపథ్యంలో బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆత్మీయ స్వాగతం పలికి, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ న్యాయవాది అలాగే హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా భాద్యతలు నిర్వహిస్తున్న, మల్లేశం కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియామకమైన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ కోర్టుకు హాజరైన సందర్భంగా లీగల్ సెల్ న్యాయవాదులతో పాటుగా సహచర న్యాయవాదులు, సీనియర్



న్యాయవాదులు ఆత్మీయంగా పలకరించి అభినందనలు తెలిపారు.సీనియర్ న్యాయవాదులు గౌతమ్ రెడ్డి, కూర శ్రీనివాస్ రెడ్డి, బీవి రమణ,గుజ్జ సతీష్,లీగల్ సెల్ న్యాయవాదులు కటకం శ్రవణ్ కుమార్, కొలిపాక చంద్రమౌళి,సుగుర్తి జగదీశ్వరాచారి,వెన్న ఆనంద్,ముద్దసాని సంపత్, ఉషకోయిల రమేష్,గుంజెటి శివ,ముత్తునూరి హరీష్ రావ్,బండారి గాయత్రి,దీరజ్,సాయి చరణ్, వినయ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దాడికి నిరసనగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

- రాజకీయ కక్ష సాధింపు చర్యలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 03:**

మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లె చౌరస్తాలో దళిత మోర్చా మండల అధ్యక్షులు కోండ్ర సురేష్, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై మరియు సంత్ రవిదాస్ గారి చిత్రపటాలపై నల్లరంగు చల్లిన కాంగ్రెస్ కార్యకర్తల దాడికి నిరసనగా రాష్ట్ర ఎస్సీ మోర్చా పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై మరియు సంత్ రవిదాస్ గారి చిత్రపటాలపై నల్లరంగు చల్లడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇలాంటి ఘటనలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ రాజకీయ కక్షతో దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు.దళిత మహనీయులు, సామాజిక సంస్కర్తల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దళిత సమాజాన్ని అవమానించే చర్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం మానుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్ రాపాక ప్రవీణ్, ఉపసర్పంచ్ డోళ్ల సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్ యాదవ్, ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, ఎదలాపురం అశ్విన్ తేజ, కార్యదర్శి గాడిచర్ల



భూమయ్య, యువ మోర్చా అధ్యక్షులు కొండ్ర వరప్రసాద్, మర్రి ఆంజనేయులు, ఆవుదారి విజయ, మార్కొండ రమేష్ పటేల్, పూసాల సాయి, ఆరేపల్లి సునంద్, తుడిచెర్ల మహేందర్, మంద శ్రీనివాస్, నాగరాజు, ఉయ్యాల శశిధర్, బాలగోని శ్రీనివాస్, కాల్వ సాయికుమార్ తదితరులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసంక్రమనీయ వ్యాధుల స్క్రీనింగ్, ఫాలోఅప్పు , చికిత్స లక్ష్యాలను ప్రతిరోజు పూర్తి చేయాలి

- అర్హులైన లబ్ధిదారులందరికీ HPV టీకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- క్యాన్సర్ కు సంబంధించిన కేసుల సమగ్ర నమోదు మరియు డేటా ఎంట్రీని క్యాన్సర్ పోర్టల్ లో ప్రతిరోజు నమోదు చేయాలి
- డా. పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (DMHO), హైదరాబాద్




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

హైదరాబాద్ జిల్లాలోని కింగ్‌కోటి, పానిపురా మరియు జంగమ్మెట్ క్లస్టర్లకు సంబంధించిన క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (DMHO), హైదరాబాద్ డా. పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సమీక్ష సమావేశం లో ఈ క్రింది కార్యక్రమంలో పై మాట్లాడుతూ..

### అసంక్రమణీయ వ్యాధులు (NCDs) స్క్రీనింగ్:

వైద్యాధికారులు అసంక్రమణీయ వ్యాధుల (NCD) స్క్రీనింగ్ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని ఆదేశించారు.

### HPV టీకా కార్యక్రమం:

అర్హులైన లబ్ధిదారులందరికీ HPV టీకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

### క్యాన్సర్ పోర్టల్ నమోదు:

క్యాన్సర్‌కు సంబంధించిన కేసుల సమగ్ర నమోదు మరియు డేటా ఎంట్రీని క్యాన్సర్ పోర్టల్‌లో సక్రమంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా నియంత్రణ:

డెంగ్యూ, మలేరియా మరియు చికున్‌గున్యా వ్యాధుల నియంత్రణకు జ్వరాలపై నిఘా (Fever Surveillance), దోమల లార్వా పెరుగుదలకు కారణమయ్యే ప్రదేశాల నిర్మూలన, దోమల నియంత్రణ చర్యలు మరియు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

### ప్రజల్లో అవగాహన:

ఇళ్లలో మరియు పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, దోమలు వృద్ధి చెందే ప్రదేశాలను తొలగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి ముందస్తు నివారణ చర్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి డా.శ్రీధర్ , జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారీ,డా.అనిత అడిషనల్ జిల్లా వైద్యాధికారి , ప్రోగ్రామ్ ఆఫీసర్స్ (Programme Officers), SPHOs, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (UPHCs) వైద్యాధికారులు మరియు బస్తీ దవాఖానాల వైద్యాధికారులు హాజరయ్యారు.



# బహదూర్‌గూడ, సరూర్‌నగర్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి క్షేత్రస్థాయి తనిఖీలు

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 03:**



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి బహదూర్‌గూడ, సరూర్‌నగర్ ప్రాంతాల్లో పలు ప్రభుత్వ సంస్థలను సందర్శించి, అక్కడ కొనసాగుతున్న సేవలు, విద్యా కార్యక్రమాలు మరియు వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా MPPS బహదూర్‌గూడ, అంగన్‌వాడీ కేంద్రం మరియు ప్రీ-ప్రైమరీ పాఠశాల, బహదూర్‌గూడ, UPHC సరూర్‌నగర్, జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం (DDRC), సరూర్‌నగర్లను సందర్శించారు.జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రంలో విద్యార్థులు, వైద్యులు మరియు సిబ్బందితో మాట్లాడి, విద్యార్థులకు అందుతున్న శిక్షణ, నిర్వహిస్తున్న తరగతులు మరియు అందుబాటులో ఉన్న పునరావాస సేవలను సమీక్షించారు. విద్యార్థుల అవసరాలు, కేంద్రం పనితీరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, దివ్యాంగులకు నాణ్యమైన సేవలు సమర్థవంతంగా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల అబద్ధపు పరిపాలనపై బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా

- నేడు ఆరుట్ల గ్రామంలో మహిళా సదస్సు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు హాజరు కావాలి
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్

**మంచాల వెలుతురు సెప్టెంబర్ 03:**

మంచాల మండలం కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ ప్రధాన కా ర్యదర్శి కాట్రోత్ బహదూర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల అబద్ధ పు పరిపాలనపై బి అర్ ఎస్ పార్టీ పోరు బాటలో భాగంగా నేడు శుక్రవారం ఉదయం10:00 గంట ఆరుట్ల గ్రామంలో మహిళా సదస్సు నిర్వహించబడుతుంది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నా యకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) పాల్గొనున్నారు కావున జిల్లా మండలనా యకులు మాజీప్రజాప్రతినిధులు అనుబంధ సంస్థల నాయకులు పార్టీ కార్యకర్తలు ముఖ్యంగా ప్రతి గ్రామం నుండి ఎక్కువ సంఖ్యలో మహిళలను తీసుకు రావాలని బిఅర్ ఎస్ పార్టీ శ్రేణుల కు పిలుపు నిచ్చారు.




# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలి

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 03:**



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ డా. కె. కిరణ్మయితో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 24న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, వేదికలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీఓలు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దా ర్లు, పోలీసు అధికారులు సమన్వ యంతో ప్రతి ఉత్సవ కేంద్రాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మ ర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. ఉత్సవ మండపాలు, విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశు ద్ధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తం గా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, నిమజ్జన ప్రదేశాల్లో తగినన్ని క్రేన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె.కిరణ్మయి, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్టేట్ ఎగ్జిక్యూటివ్ రవీందర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఛైర్మన్ కె.నిరంజన్, సెక్రెటరీ సాయికిరణ్ చారి, వైస్ ప్రెసిడెంట్ టి.ఆనంద్ గౌడ్, ఆర్డీఓలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, ఆర్అండ్‌బీ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్ – మహా ధర్నా" విజయవంతం చేయడానికి HoD శాఖల్లో సన్నాహక సభలు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 3, :**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (TGEJAC) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ – మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని TGEJAC రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.ఈ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, కన్వీనర్ శ్రీ వెంకట్ గండూరి, ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ హరికృష్ణ పంతులు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ శ్రీ ఎం.బి. కృష్ణా యాదవ్ మరియు ఫైనాన్స్ సెక్రటరీ శ్రీ కుర్రాడి శ్రీను గార్ల ఆధ్వర్యంలో వివిధ HoD శాఖల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, ఆబ్కారీ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, ప్రజారోగ్య వైద్య విధాన పరిషత్ తదితర శాఖల్లో ఉద్యోగులతో సన్నాహక సమావేశాలు నిర్వ హించి, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఉద్యోగులను చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్యోన్ముఖులను చేస్తూ, సెప్టెంబర్ 10న పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా TGEJAC హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. మన డిమాండ్లు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ వెంకట్ గండూరి, శ్రీ ఎం.బి. కృష్ణా యాదవ్, శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి, శ్రీ పంతులు హరికృష్ణ, శ్రీ నాగిరెడ్డి, శ్రీ కుర్రాడి శ్రీను, శ్రీ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అర్మానీ రాజు, టి.ఎల్. స్వామి, వేదిక్, శ్రీధర్, ఖదీర్, కిరణ్, దాస్, హరి, క్రాంతి, ప్రభాకర్, సుజాత, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన "ఉద్యోగ పోరు బాట" గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.

# పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 3:**

పల్లవి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించి తమ ప్రతిభ, క్రమశిక్షణ, సమన్వయాన్ని చాటుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న విద్యార్థులతో కళాశాల ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం నెలకొంది. శ్రీకృష్ణుడి జీవితం, లీలలు, బోధనలను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తిగీతాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రేమ, ధర్మం, కర్తవ్యనిష్ఠ, ధైర్యం, కరుణ, నిస్వార్థ సేవ వంటి శ్రీకృష్ణ తత్వంలోని విలువలను వివరిస్తూ విద్యార్థులు స్ఫూర్తిదాయక సందేశాలను అందించారు. కార్యక్రమం ముగింపులో నిర్వహించిన ఉట్టి కొట్టే వేడుక ఉత్సాహభరితంగా సాగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బి.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, భగవద్గీతలోని విలువలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, నైతికత, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. ప్రశాంత్ కుమార్ భగవద్గీతలోని కర్తవ్యనిష్ఠ, మనోనిగ్రహం, సమత్వ భావన, నిస్వార్థ సేవ విలువలను విద్యార్థులకు వివరించారు. నృత్యాలు, భక్తిగీ తాలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ధనుంజయ రావు కొడాలి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా మ్ ఆఫీసర్ ఎ. సంతోష్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో 103 సీసీ కెమెరాల ఏర్పాటు

**సైబరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్., ఆదేశాల మేరకు ప్రజల భద్రత కొరకు, నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం కోసం సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను సైబరాబాద్ పోలీసులు విస్తరిస్తున్నారు.ఈ క్రమంలో ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 103 సీసీ కెమెరాలను శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీ. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ప్రజల భద్రతకు ఒక మూడో కన్నులా పనిచేస్తాయని తెలిపారు. నేరాలను అరికట్టడంతో పాటు, ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడం, వారి కదలికలను ట్రాక్ చేయడం, దర్యాప్తులో కీలక ఆధారాలను సేకరించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ముఖ్యమైన కూడళ్లు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాలు, నేరాలకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల పోలీసుల నిఘా మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని, ప్రజల భాగస్వామ్యంతోనే మరింత సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలమని డీసీపీ పేర్కొన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను ఈ సందర్భంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. ప్రజల భద్రత కోసం సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి పోలీసులకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేరాల నివారణ, నేరస్తులపై నిఘా, ప్రజల భద్రత కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించడంతో పాటు, ప్రజలు మరియు వివిధ సంస్థల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటును కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సుధీర్, ఇతర పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు పాల్గొన్నారు.





# వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి






- సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి
- కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 03:**
వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలో పారిశుధ్య నిర్వహణ, దోమల నియంత్రణ, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధుల నివారణపై కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, జవాన్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలోని పలు డివిజన్లలో నివాస గృహాల మధ్య, ఇళ్ల చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి డివిజన్‌లో జవాన్లు, పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి నీరు నిలిచే ఖాళీ స్థలాలను గుర్తించాలని సూచించారు. సంబంధిత స్థల యజమానులకు వెంటనే నోటీసులు జారీ చేసి, నీరు నిల్వ కాకుండా మట్టి లేదా మొరం నింపడం, కలుపు మొక్కలు, చెత్తాచెదారం తొలగించడం, అవసరమైన చోట నీటి ప్రవాహ మార్గాలను ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్లక్ష్యం చేసే స్థల యజమానులపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఖాళీ స్థలాలతో పాటు ఇళ్ల పరిసరాలు, నిర్మాణంలో ఉన్న భవనాలు, సెల్లార్లు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూలకుండీలు, నీటి తొట్టెలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, కూలర్లు తదితర ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని మేయర్ సూచించారు. ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, డ్రైనేజీలు, నాలాలు, కల్వర్టుల్లో పేరుకుపోయిన చెత్త, పూడికను ముందుగానే తొలగించి వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణలో ఎలాంటి అంతరాయం లేకుండా వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.దోమల నివారణకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా మందుల పిచికారీ, ఫాగింగ్ కార్యక్రమాలను అవసరమైన మేరకు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య సమస్యలు, నీటి నిల్వకు సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు డివిజన్‌వారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. చేపట్టిన పారిశుధ్య పనుల వివరాలను ఫొటోలతో సహా ప్రతిరోజూ ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశించారు.మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాలు సమన్వయంతో పనిచేసి నగరంలో ఎక్కడా నీటి నిల్వలు, చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీలు పొంగిపొర్లడం వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మేయర్ స్పష్టం చేశారు. అధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చిన ప్రాంతాల్లోనే కాకుండా అన్ని డివిజన్లలో నిరంతరం క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ప్రజలు కూడా తమ ఇళ్లు, ఖాళీ స్థలాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సీజనల్ వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు, పారిశుధ్య ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశించారు.ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కమిషనర్లు సువార్థ, ఎన్.డి. అయాజ్,అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, శానిటరీ సూపర్‌వైజర్ శ్యామ్ రాజ్, వెటర్నరీ డాక్టర్ దుర్గాప్రసాద్, జవాన్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్లు స్వామి, రమేష్ మరియు అధికారులు పాల్గొన్నారు




# నగరం లోని21, 44, 62వ డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత – మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 03:**

కరీంనగర్ నగర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.నగరంలోని 21వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న బాత్రూమ్ నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం 44వ డివిజన్ శ్రీనగర్ కాలనీలోని సంతోషిమాత ఆలయం వద్ద చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.తదుపరి 62వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ .. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ తదితర సదుపాయాలను మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మేయర్ స్పష్టం చేశారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం,



చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, పెద్దపెల్లి శ్రీలేఖ జితేందర్, గాజా రామ శివరాం, కర్రె పద్మ అనిల్, ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బీజేపీ నాయకులు కొండపల్లి సతీష్, బండి ప్రమోద్, కపిల్, మహేష్, దీపు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆయా డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.



# పేద కుటుంబానికి వైద్య సహాయం - సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి

- కోలా రమేష్ గౌడ్

**సూర్యాపేట జిల్లా వెలుతురు సెప్టెంబర్ 03:**

గురువారం రోజున తాటిపాముల గ్రామానికి చెందిన, కక్కిరేణి మాధవి గారికీ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ద్వారా రూ.45,000/- వేల రూపాయలు) ఈ ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారికి,అలాగే ఈ సహాయం కోసం కృషి చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామేలు గారికి కృతజ్ఞతలు. ప్రజల ఆరోగ్యం కోసం... ప్రజల కష్టాల్లో అండగా...

ఎల్లప్పుడూ ప్రజల పక్షాన కోలా రమేష్ గౌడ్ సహకారంతో గురువారం రోజున అందించడం కక్కిరేణిమాధవి C/O: బిక్షమయ్య, తాటిపాముల గ్రామం తిరుమలగిరి మండలం, సూర్యాపేట జిల్లా



# బీసీ మంత్రి కొండ సురేఖ భర్తరఫ్ దుర్మార్గం బీసీల పట్ల కుట్ర పూరితంగా వ్యవహరించడం సరికాదు.

- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**

బీసీ మంత్రి అయిన కొండ సురేఖను భర్తరఫ్ చేయడం చాలా అన్యాయమని బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నిరంకుశంగా వ్యవహరించడం అతిపెద్ద తప్పిదమని బీసీ



జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ వెనుక ముందు ఏమీ ఆలోచించకుండా బీసీ మహిళ మంత్రిని మెడబెట్టి గెంటివేయడం చాలా అవమానకరమన్నారు.

కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. యావత్ బీసీ లను అవమానించినట్టేనని అన్నారు.

# లండన్ కిడ్స్ స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వెలుతురు మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 03:**

మహబూబాబాద్ లోని లండన్ కిడ్స్ పాఠశాలలో గురువారం నాడు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు గోపిక కృష్ణ వేషధారణ లో అలరించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఉట్లు కొట్టడం , నృత్యాలతో ఘనంగా



వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బూర పూర్ణ చందర్ మరియు బూర శరణ్య, ఏవో గాడిపెల్లి సుమన్, ప్రిన్సిపల్ లు భూక్యా హిమబిందు, కుసుమ మీనాక్షి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బీజేపీ జిల్లా లీగల్ సెల్ ఆధ్వర్యంలో సాయి ని మల్లేశం కు ఘన సన్మానం

**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 03:**
కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా సాయిని మల్లేశం నియమితులైన అనంతరం వ్యక్తిగత పనులపై గురువారం రోజున మొదటిసారిగా కరీంనగర్ కోర్టుకు విచ్చేసిన నేపథ్యంలో బీజేపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆత్మీయ స్వాగతం పలికి, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్ శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ న్యాయవాది అలాగే హుస్నాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా భాధ్యతలు నిర్వహిస్తున్న, మల్లేశం కరీంనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులుగా నియామకమైన తర్వాత మొదటి సారిగా కరీంనగర్ కోర్టుకు హాజరైన సందర్భంగా లీగల్ సెల్ న్యాయవాదులతో పాటుగా సహచర న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు ఆత్మీయంగా పలకరించి అభినందనలు తెలిపారు.సీనియర్ న్యాయవాదులు గౌతమ్ రెడ్డి, కూర శ్రీనివాస్ రెడ్డి, బీవి రమణ,గుజ్జ సతీష్,లీగల్ సెల్ న్యాయవాదులు కటకం శ్రవణ్ కుమార్, కొలిపాక చంద్రమౌళి,సుగుర్తి జగదీశ్వరాచారి ,వెన్న



ఆనంద్,ముద్దసాని సంపత్, ఉషకోయిల రమేష్,గుంజెటి శివ,ముత్తునూరి హరీష్ రావ్,బండారి గాయత్రి,దీరజ్,సాయి చరణ్, వినయ్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ పై కాంగ్రెస్ కార్యకర్తలు దృష్టి పెట్టాలి

- సర్ నియోజకవర్గ ఇంచార్జి కొండేటి మల్లయ్య.

**మోత్కూరు, సెప్టెంబర్ 03, వెలుతురు న్యూస్ :**
ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ ప్రక్రియలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో 48 వేల ఓటర్లు తమ ఓట్లను కోల్పోయారని పిసిసి ఉపాధ్యక్షులు,సర్ ప్రక్రియ తుంగతుర్తి ఇంచార్జ్ కొండేటి మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల తొలగింపు అంశంపై గురువారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో మోత్కూరు,అడ్డగూడూరు మండలాల కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎక్కువ మొత్తంలో ఓట్లు కోల్పోయినందున నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బి.ఎల్. ఏ లు బి.ఎల్.వో లతో కలిసికట్టుగా సర్ ప్రక్రియలో తప్పొప్పులను సరి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సర్ నియోజకవర్గం కోఆర్డినేటర్ పి. నరసింహ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న డిసిసి కార్యదర్శి కూరెళ్ళ శ్రీరాములు,, మండల నాయకులు లెంకల వేణు, బీసు వెంకటయ్య, అవిశెట్టి కిరణ్ పాల్గొన్నారు.

# నూతన అగ్నిమాపక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మోత్కూరు సెప్టెంబర్03,వెలుతురు :**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రెండు కోట్లతో నిర్మిస్తున్న ఫైర్‌స్టేషన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం మూడు జిల్లాల పరిధిలో విస్తరించి ఉందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు అత్యవసర సమయాల్లో అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.మోత్కూరులో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుతో చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యంగా మోత్కూరు పట్టణం వాణిజ్య కేంద్రంగా విస్తరిస్తున్నందున అగ్ని ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో ఫైర్ సిబ్బంది త్వరగా సంఘటనా స్థలానికి చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఫైర్‌స్టేషన్



ఏర్పాటుకు స్థలం కేటాయించామని, అక్కడ కూడా ఫైర్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను కోరినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

ప్రజల భద్రతకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనసయ్య, మున్సిపల్ కమిషనర్ జి. నరసయ్య, జిల్లా ఫైర్ అధికారి మధుసూదన్‌రావు, మోత్కూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ భీముడు, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముందల విమల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మోత్కూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజ్‌గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య, ఘనగాని శైలజ, సీనియర్ నాయకులు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, కళ్యాణ్ చక్రవర్తి, బద్దం నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్యానర్లు తొలగించడంపై బీఆర్ఎస్ భగ్గు..



- జాతీయ రహదారిపై ఎమ్మెల్యే మాణిక్‌రావు ధర్నా
- కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి.. కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు

**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో బ్యానర్ల తొలగింపు వ్యవహారం రాజకీయ ఉద్రిక్తతకు దారితీసింది. లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బ్యానర్లను మున్సిపల్ అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే కే. మాణిక్‌రావు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.బ్యానర్ల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ వచ్చి సమాధానం చెప్పే వరకు ధర్నా విరమించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఆందోళన కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించిన పోలీసులు, ఎమ్మెల్యే మాణిక్‌రావుతో కలెక్టర్ మాట్లాడేలా చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. ఎలాంటి అంతరాయం కలగకుండా తాము ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు కావాలనే తమను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు.లైఫ్‌స్టైల్ కాంప్లెక్స్ వద్ద ఇతరుల బ్యానర్లు కూడా ఉన్నాయని, వాటిని తొలగించకుండా కేవలం బీఆర్ఎస్‌కు చెందిన బ్యానర్లను మాత్రమే తొలగించడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే ప్రశ్నించారు. తనను దళిత ఎమ్మెల్యేగా ఉన్నందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై తప్పకుండా విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకుంటామని, రేపు మున్సిపల్ కమిషనర్ మీతో కలుస్తారని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే మాణిక్‌రావు ధర్నాను విరమించారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.



# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- **లైసెన్స్‌డ్ సర్వేయర్లు విధులకు హాజరుకా కపోతే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలి**
- **ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెవెన్యూ, రీ - సర్వే, రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై భద్రాద్రి ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణ శాఖల కార్యదర్శులతో సమీక్ష**
- **అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదు.. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా వెలుతురు సెప్టెంబర్ 03:**
రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ప్రతి భూయజమానికి చట్టబద్ధమైన హక్కులు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం భద్రాద్రి ఐడీఓసీ కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని రెవెన్యూ, భూ రీ-సర్వే, రిజిస్ట్రేషన్, హౌసింగ్ అంశాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం తెలంగాణ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ (సీ.సీ.ఎల్.ఏ), రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శిగా డి.ఎస్. లోకేశ్ కుమార్, రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు) రాజీవ్‌గాంధీ హనుమంతు లతో కలిసి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని భూ రీ – సర్వే పురోగతి, నాన్-కెడస్ట్రల్ , కెడస్ట్రల్ గ్రామాల్లో సర్వే పనులు, లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరు, 22-ఏ భూముల వివరాలు, సాదా బైనామాలు, అటవీ – రెవెన్యూ భూముల సరిహద్దు వివాదాలు, ధరణి స్థానంలో అమలులోకి వచ్చిన భూ భారతి చట్టం, రిజిస్ట్రేషన్ శాఖ నూతన కార్యాలయాల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, రెండో విడత ఇళ్ల మంజూరు, ఉచిత ఇసుక సరఫరా తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..సామాన్య ప్రజానీకం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని రూపొందించి దానిని పకడ్బందీగా అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా రెవిన్యూ సిబ్బంది తాహసిల్దార్, ఆర్డీవోలు సిబ్బంది పనిచేయాలన్నారు. భూములు ఉన్నవారికి న్యాయం చేసేలా ఈ భూ భారతి చట్టం రూపొందిందని, ఏటువంటి దరఖాస్తులు వచ్చిన సర్వే చేసి సంబంధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధుల పూర్తి సహాయ సహకారాలు సమన్వయంతో ఈ సర్వేను పూర్తి చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే ముఖ్యమని వారి సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు, రైతుల కోసమే ఈ చట్టాన్ని రూపొందించామని అధికారులకు సిబ్బంది కోసం కాదని అధికారులను హెచ్చరించారు. అలసత్వం చేసిన ఎలాంటి అధికారినైనా ఉపేక్షించేది లేదని శాఖ పరమైన చర్యలు తక్షణమే తీసుకుంటానని స్పష్టం చేశారు. ఈ రివ్యూ సమావేశం కేవలం కాగితాల కోసం పెట్టలేదని.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలను వెలికి తీసి అధికారుల సమక్షంలో పరిష్కరించేందుకు ఏర్పాటు చేశామని తెలియజేశారు. గత కొన్ని నెలలుగా కార్యాలయాల్లో ఎన్ని అప్లికేషన్ పెండింగ్ ఉన్నాయో వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అధికారుల ప్రవర్తనలో మార్పు రాకపోతే వారిపై చర్యలు తీసుకుంటానని మంత్రి పొంగులేటి అన్నారు. ఎంతమంది లైసెన్స్ సర్వేయర్లు విధులు నిర్వహిస్తున్నారని వారి పరిధిలో ఎంత భూమి సర్వే చేశారో నివేదిక సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు చేసే పనులకి రాష్ట్ర ప్రభుత్వం తలదించుకునేలా ఉంటుందని, సరి చేసుకోకపోతే ఇబ్బందులు తప్పవని అన్నారు. ఏ దినపత్రిక చూసిన సబ్ రిజిస్టర్లు, తాహసిల్దారుల పైనే కథనాలు ప్రచురితమవుతున్నాయని వాటన్నిటిని నివేదిక నా దగ్గర ఉందని తెలియజేశారు. నిబంధనల విరుద్ధంగా పనిచేసే హక్కు, ధైర్యం మీకు ఏవరించారని ఆ విధంగా పనిచేస్తే ఉపేక్షించనని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లను, సబ్ రిజిస్టర్ లను కిందిస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి సకాలంలో ఈ సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తు చేసుకునే ప్రతి దరఖాస్తుదారుడు ఒక మనిషిగా అధికారులు గుర్తించాలని ఆ విధంగా వారి సమస్యను పరిష్కరించేలా పనిచేయాలని అన్నారు. మొదటి విడత ఎల్ 1 క్యాటగిరిలో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ళను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు ప్రారంభం గాని ఇల్లులు రెండో విడత ఇందిరమ్మ ఇల్లుల జాబితాలో చేర్చాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రవాణాతో కలిపి రు. 230 సిమెంట్ బస్తా ఉందని వాటితో లబ్ధిదారులకు వెలుసుబాటు కలుగుతుందని అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. రాష్ట్రంలో జనగామ కలెక్టర్ రూపొందించిన యాప్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉందని వాటిని అన్ని జిల్లాల కలెక్టర్లు అమలు చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వేలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు తప్పనిసరిగా పాల్గొనాలని మంత్రి స్పష్టం చేశారు. రీ-సర్వే విధులకు హాజరు కాకుండా ప్రైవేట్ సర్వేలకు మాత్రమే పరిమితమయ్యే సర్వేయర్లకు నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూ సర్వే పనులకు అవసరమైన శిక్షణ పొందిన సిబ్బందిని తగిన సంఖ్యలో సిద్ధం చేయాలని, ప్రత్యామ్నాయ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్లు, అదనపు కలెక్టర్లను ఆదేశించారు. సర్వే పనులను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సర్వేను వేగవంతం చేయాలన్నారు.ధరణి స్థానంలో ప్రభుత్వం నూతన భూ భారతి వ్యవసాయ, రెవెన్యూ చట్టాలను తీసుకువచ్చి, అధికారాలను వికేంద్రీకరించి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్ స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించిందని మంత్రి తెలిపారు.ప్రజలకు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా, పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. సాదా బైనామాలు తదితర సమస్యలను సమగ్రంగా పరిశీలించి, అర్హత ఉన్న ప్రతి రైతుకు చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దు వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశమై, శాస్త్రీయ పద్ధతుల్లో భూముల కొలతలు చేపట్టి సరిహద్దులను నిర్ధారించాలని సూచించారు.గతంలో పోడు భూములకు పట్టాలు పొందిన రైతులు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు తదితర సౌకర్యాలు పొందే సమయంలో ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు ఎదుర్కోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, మంజూరు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఇళ్ల మంజూరులో లబ్ధిదారుల నుండి డబ్బులు తీసుకుంటే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలకు చట్టబద్ధమైన హక్కులు కల్పిస్తూ, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడం, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.భూ సర్వే, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలులో అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు.ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, మాలోత్ రాందాస్ నాయక్, కోరం కనకయ్య,డాక్టర్ మట్టా రాగమయి,జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావ్,ఖమ్మం,భద్రాద్రి జిల్లా కలెక్టర్లు దివాకర్, అంకిత్,జిల్లా అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) వేణుగోపాల్, శ్రీనివాసరావు,స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ,విద్యా చందన,భద్రాచలం ఐటీడీఏ పీఓ రాహుల్, డీ.ఎఫ్.ఓ విక్రమ్ సింగ్,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, హౌసింగ్,సర్వే, ఫారెస్ట్, ఇతర శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు సన్నద్ధం కండి

- **అన్ని శాఖలు ముందస్తు సమాచారంతో సిద్ధంగా ఉండాలి**
- **ప్రతి శాఖలో సమావేశాల కోసం నోడల్ అధికారిని నియమించుకోవాలి: సీఎస్ సంజయ్ జాజు**



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 3:**
ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగే ప్రశ్నలకు తగిన సమాధానాలను త్వరితగతిన అందించేందుకు అన్ని శాఖలు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అసెంబ్లీ సమేశాల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ గౌరవ సభ్యులు ప్రస్తావించే అంశాలపై సంబంధిత శాఖలు తగిన సమాచారంతో సిద్ధంగా ఉండాలని, ప్రతి శాఖ తరఫున అసెంబ్లీలో ఒక నోడల్ అధికారిని నియమించి, ప్రశ్నలకు సమాధానాల తయారీ, సమాచార సేకరణ, సమన్వయం తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సీఎస్ ఆదేశించా రు. ఉన్నతాధికారులు, విభాగాధిపతులు అవసరమైన సమాచారంతో ముందస్తుగా సిద్ధంగా ఉండాలని, శాసనసభలో ఏదైనా ప్రశ్నకు సంబంధించి అదనపు సమాచారం అవసరమైన సందర్భంలో వెంటనే సంబంధిత శాఖల నుంచి వివరాలను సేకరించి, నిర్ణీత సమయంలో సమాధానం అందించే విధంగా సమన్వయ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రశ్నోత్తరాలకు సంబంధించిన సమాచారాన్నిఅసెంబ్లీ అధికారులకు వెంటనే అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, బిఎండి ఎక్కా, వాణి ప్రసాద్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మళ్లీ వీవీఎస్ లక్ష్మణ్‌కే అవకాశం.. కేంద్రం ఆమోదం

మరో రెండు వారాల్లో మొదలయ్యే ఆసియా క్రీడల్లో (Asian Games 2026) టీమ్ ఇండియా తలపడనున్న సంగతి తెలిసిందే. నేరుగా క్వార్టర్ ఫైనల్‌లో తలపడనుంది. జపాన్ వేదికగా ఈ క్రీడలు జరగనున్నాయి. అయితే, భారత జట్టుతోపాటు కోచ్‌గా వెళ్లేందుకు వీవీఎస్ లక్ష్మణ్‌కు మళ్లీ అవకాశం వచ్చింది. ఈ మేరకు కేంద్ర క్రీడల శాఖ ఆమోదం తెలిపింది. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ జాబితాలో వీవీఎస్ లక్ష్మణ్ పేరూ ఉంది. టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్థానంలో లక్ష్మణ్ (VVS Lakshman) ఈ బాధ్యతలను నిర్వర్తిస్తాడు. దాదాపు అదే సమయంలో వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో భారత్ తలపడనుంది. అందుకే, గంభీర్ స్వదేశంలోనే ఉంటాడని బీసీసీఐ పేర్కొంది.

**లక్ష్మణ్ టీమ్ ఇదీ..**
ఆసియా క్రీడలకు లక్ష్మణ్ కోచ్‌గా వెళ్లడం ఇది వరుసగా రెండోసారి. 2023లో చైనా వేదికగా జరిగిన పోటీలకూ లక్ష్మణే మార్గదర్శకుడు. అప్పుడు టీమ్‌ఇండియా (Team India) బంగారు పతకం నెగ్గింది. ఆ తర్వాత పలు సిరీస్‌లకూ గంభీర్ స్థానంలో లక్ష్మణ్ కోచ్‌గా వెళ్లాడు. ఈసారి ఆసియా క్రీడలకు తన కోచింగ్ బృందంలో మాజీ క్రికెటర్లు సునీల్ జోషి, హృషికేశ్ కనిత్కర్, శుభదీప్ ఘోష్‌కు అవకాశం దక్కింది. మరూఫ్ ఫజందార్‌ను టీమ్ లీడర్‌గా కేంద్రం నియమించింది. ఇప్పటికే టీ20 జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. శ్రేయస్ అయ్యర్ (Shreyas Iyer) నాయకత్వం వహిస్తుండగా.. అతడికి డిప్యూటీగా తెలుగు కుర్రాడు తిలక్ వర్మ (Tilak Varma)కు అవకాశం దక్కింది. ఇందులో వైభవ్ సూర్యవంశీ, జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఉన్నారు. ఆసియా క్రీడల్లో అతిపిన్న వయస్కుడైన క్రికెటర్‌గా వైభవ్ నిలిచాడు. మరోవైపు హెడ్ కోచ్ అమోల్ ముజుందార్, అవిష్కార్ సాల్వి నేతృత్వంలోనే భారత అమ్మాయిల జట్టు ఆసియా క్రీడల బరిలోకి దిగనుంది.




# మోదీ కోసం ఆ గిఫ్ట్ ఇద్దామనుకున్నా.. కానీ!: బెల్జియం ప్రధాని

భారత పర్యటనకు విచ్చేసిన బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ (PM Bart De Wever) ప్రధాని నరేంద్ర మోదీకి ఓ అరుదైన కానుక ఇవ్వాలనుకున్నారు. బెల్జియంలోని అత్యుత్తమ చాక్లెట్‌తో ప్రత్యేకంగా రూపొందించిన ఇండియా గేట్ ప్రతిరూపాన్ని బహుమతిగా తీసుకొచ్చారు. అయితే, భారత్‌కు చేరుకునేలోపే అనుకోని ఇబ్బంది ఎదురవ్వడంతో.. ప్రయాణ సమయంలోనే ఆ సున్నితమైన చాక్లెట్ శిల్పం కరిగిపోయింది. దీంతో ఈ అపురూప కానుకను ఆయన మోదీకి అందించలేకపోయారు. ఎంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన కానుక ఇలా మార్గమధ్యంలోనే పాడైపోవడంతో ఆయన నిరాశ చెందారు. మరో ప్రతిరూపం బెల్జియంలో సిద్ధంగా ఉందని.. ఎలాగైనా దాన్ని మోదీకి సురక్షితంగా అందిస్తానని చెప్పారు. చాక్లెట్లు దౌత్య సంబంధాలకు చాలా మంచివి కానీ,



దౌత్య ప్రయాణాలకు మాత్రం అంత మంచివి కాదని అర్థమైందని వెవర్ సరదాగా చమత్కరించారు. మొదటి ప్రపంచ యుద్ధంలో బెల్జియం తరఫున పోరాడిన భారత సైనికుల వీరత్వం, త్యాగాలను స్మరించుకునేలా ఈ చాక్లెట్ రూపొందించారు. ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక అనుబంధానికి ప్రతీకగా దీన్ని మోదీకి అందించాలని వెవర్ ఆశించారు.



# INDEPENDENT DUPLEX HOUSE
# FOR SALE
## REGISTRATION COLONY, YAPRAL
**VERY CLOSE TO INDUS SCHOOL**

PEACEFUL LOCALITY
PRIME LOCATION




### INDICATIVE PRESENT MARKET VALUE
**₹1.70 Cr – 1.72 Cr***
(Negotiable)

*Indicative estimate based on May 2026 market trends, property size, location advantage & comparable sales in Yapral area. Final value subject to verification.

### PROPERTY DETAILS
- Plot Area: 152 Sqyds (Approx.)
- Built-up Area: 2350 Sqft (Approx.)
- Facing: North East
- Road Width: 40 Feet
- Age of Property: 7 Years
- Vasthu Compliant | Clear Title

### HOME FEATURES
- Duplex Independent House
- 3 Bedrooms
- 3 Bathrooms
- Spacious Hall & Living Area
- Modular Kitchen
- Pooja Room
- Facing Garden
- North East Facing
- Fully Furnished
- Vasthu Compliant
- Good Ventilation & Natural Light

### HIGHLIGHTS OF BUYING IN YAPRAL REGISTRATION COLONY
- Very close to Indus School
- Peaceful & Well Developed Locality
- 40 Feet Wide Roads
- Excellent Connectivity
- Close to Schools, Colleges, Hospitals, Markets & Banks
- Easy Access to ORR, ECIL, Kushaiguda, Secunderabad
- Surrounded by Good Residential Neighborhood
- High Rental Demand Area
- Clear Title & Ready to Move In
- Future Growth & Investment Potential

### NEARBY & CONNECTIVITY
- Indus School – 2 mins
- Yapral Main Road – 3 mins
- Kushaiguda Market – 5 mins
- ECIL X Roads – 8 mins
- ORR (Medchal Exit) – 10 mins
- Secunderabad – 20 mins



A PERFECT HOME FOR YOUR FAMILY
LIVE IN PEACE.
INVEST IN VALUE.

### WHY THIS PROPERTY?
- Prime Location
- Peaceful & Secure Colony
- All Basic Amenities Nearby
- Ideal for Self Use or Investment
- Good Appreciation Potential

SITE VISIT ANYTIME BY PRIOR APPOINTMENT


CONTACT
**ASHWIN 98491 94366**
FOR PURCHASE ENQUIRIES & SITE VISIT

CLEAR TITLE | LEGAL VERIFICATION | SAFE INVESTMENT | BEST VALUE FOR MONEY

REGISTRATION COLONY, YAPRAL – A PRIME, PEACEFUL & WELL CONNECTED LOCALITY

# 3 BHK FLAT FOR SALE – DAMMAIGUDA

Prime Locality • Close to Main Road • Excellent Connectivity




**INDICATIVE PRESENT MARKET VALUE:**

**₹72–82 LAKH***

Suggested marketing price:

**₹79 LAKH negotiable***

*Indicative estimate based on 2026 online asking-price comparables; final value depends on exact micro-location, age/condition, approvals, title, amenities and negotiation. Independent valuation/legal due diligence advised.

## PROPERTY PARTICULARS (VERIFIED)

- Flat No.: 201
- Floor: First Floor
- Project: Chandra Prabha Residency
- Built-up Area: 1,560 Sq.Ft.
- Undivided Land Share: 51 Sq.Yds. (426.36 Sq.Mtrs. is the document's stated equivalent; do not reinterpret this)
- Parking: 1 Car Parking
- Survey No.: 403
- Plot Nos.: 20 & 21
- Location: Dammaiguda H/o Nagaram Village, Keesara Mandal, Medchal-Malkajgiri District

## WHY DAMMAIGUDA?

- Near main roads & daily conveniences
- Strong access toward ECIL / Keesara / ORR
- Schools, hospitals & shopping nearby
- Established residential neighbourhood
- Good end-use + rental potential
- Growth corridor of Hyderabad's northeast

**CIVIC NOTE:** The deed uses the historical Nagaram Village description; Dammaiguda/Nagaram areas were merged into GHMC from 13-Dec-2025.

**VIDEO REFERENCE:** Dammaiguda flat video (2019): supplied YouTube reference

**CONTACT ASHWIN • 98491 94366**

**For purchase enquiries & site visit**


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com